RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | శనివారం 11 అక్టోబర్ 2025 | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక: 112

### కాంగ్రెస్ ప్రయత్నాలు ఆర్గానిక్ అని

# బీసీలు నమ్ముతారా?

**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై హైకోర్టు స్టే విధించింది. దీంతో మండల్ కమిషన్ లాంటి ఉద్యమం తెస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు.. రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రకటించారు. తీన్మార్ మల్లన్న బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఇతర నేతలూ స్పందించారు. రాజకీయ పార్టీలు..ఒకరిపై ఒకరు నిందలేసుకున్నాయి. రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని హరీష్ రావు ఆరోపించారు. అసలు బీఆర్ఎస్ చేసిన చట్టం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని భట్టి విక్రమార్క ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపించారు. ఎవరి రాజకీయం వారిదే. నిజంగా బీసీలు ఏమనుకుంటున్నారు ?

**రాజకీయ ఆయుధంగా మారిన బీసీలు:**

బీసీ సామాజికవర్గానికి చెందిన వారు తెలంగాణలో యాభై



శాతానికిపైగా ఉన్నారని కులగణన రిపోర్టులో తేల్చారు. వారి మద్దతు ఉంటే తిరుగులేని విధంగా **మిగతా** 2లో

### హైదరాబాద్ అభివృద్ధికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**హైదరాబాద్:** నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఫలితాలు కనిపిస్తున్నాయి..**

హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి



చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే **మిగతా** 2లో

### కార్పొరేషన్ లో పట్టు

# వయా ఉపఎన్నిక

**హైదరాబాద్, అక్టోబరు 10:**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అనుసరించాలనుకున్న వ్యూహం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయిందనే సంకేతాలు వెలువడుతున్నాయి. బీజేపీ అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించి, తెలంగాణ రాజకీయాల్లో తమ ఉనికిని, నిర్ణయాత్మక శక్తిని



చాటుకోవాలని టీడీపీ భావించింది. అయితే, ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆ మద్దతును తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తటస్థ వైఖరి అవలంబించాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో టీడీపీ మద్దతు ఇచ్చేందుకు సిద్ధమైనా కూడా బీజేపీ నిరాకరించిందని సమాచారం. ఇందుకు అనేక కారణాలను బీజేపీ వెల్లడించినట్లు సమాచారం. ముఖ్యంగా తెలంగాణలో చంద్రబాబుపై ఉన్న వ్యతిరేకత వల్లే టీడీపీ మద్దతు తీసుకోకూడదని బీజేపీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలోని ప్రధాన వర్గాల్లో చంద్రబాబుపై బలమైన వ్యతిరేకత ఉన్నట్లు బీజేపీ నాయకత్వం **మిగతా** 2లో



### నోరు జారుతున్న

# మంత్రులు..

**హైదరాబాద్, అక్టోబరు 10:**తెలంగాణ మంత్రుల మాటలు మంటలు రేపుతున్నాయి. పరుష పదజాలంతోనూ, అనాలోచితంగా చేసే వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ఈ తరహా వ్యాఖ్యలు మంత్రుల మధ్య విబేధాలు సృష్టిస్తుంటే, ఇక ముఖ్యమంత్రి (సీఎం) చేసిన వ్యాఖ్యలను ఏకంగా సుప్రీంకోర్టే తప్పుబట్టింది. అందుకే నాలుకను 'రెండు అంచుల ఖడ్గం'గా చెబుతారు. అది పక్క పార్టీ వాళ్లనే కాదు, సొంత పార్టీ వాళ్లను కూడా ఖండించేయగల శక్తిగలది. అయితే, తెలంగాణలో ఈ మాటలు రేపుతున్న చిచ్చు ఏంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మధ్య మాటల యుద్ధానికి తెరలేచింది. అయితే,

### అయినా కమలం ఎందుకో

# వెనుకబడింది

**హైదరాబాద్, అక్టోబరు 10:**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వెలువడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఈ ఉపఎన్నికపై ఎక్కువగా ఫోకస్ పెట్టాయి. కానీ భారతీయ జనతా పార్టీమాత్రం ఇప్పటికీ అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహం విషయంలో వెనుకబడింది. ఇది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఈ కీలక నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని చెబుతున్నప్పటికీ, పార్టీలో నెలకొన్న అంతర్గత సందిగ్ధత, ఆలస్యం పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి.బీజేపీ ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం, రాష్ట్ర నాయకత్వం మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాలేనని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య అభ్యర్థి ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వస్తున్నాయి. ఈ అంతర్గత విభేదాల కారణంగానే జాప్యం జరిగిందని, అందుకే సమస్య



పరిష్కారం కోసం హైకమాండ్ ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసిందని సమాచారం. ఇది పార్టీలోని సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది.మరోవైపు, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటి జయసుధను బీజేపీ బరిలోకి దించే అవకాశం **మిగతా** 2లో

### ప్రత్యామ్నాయాలపై

# సర్కార్ దృష్టి

కిం కర్తవ్యం

**హైదరాబాద్, అక్టోబరు 10:**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీవో నెంబర్ 9 అమలుపై హైకోర్టు మధ్యంతర స్టే విధించడం తెలిసిందే. దీంతో, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని ఆ ప్రకటనలో పేర్కొంది. జీవో నెంబర్ 9పై హైకోర్టు మధ్యంతర స్టే విధించడంతో, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన ఆప్షన్స్ ఉన్నాయికామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఎం.ఎస్. నెంబర్ 9ని జారీ చేసింది. అయితే, ఈ జీవో అమలుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో, ఇప్పుడు ఆ పార్టీ ముందున్న చట్టపరమైన, రాజకీయపరమైన 'బిగ్ త్రీ' ఆప్షన్స్ ఇవే:

ఆప్షన్ 1: సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే ఎత్తివేయించడం

హైకోర్టు జీవో నెంబర్ 9పై విధించిన స్టేను సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ప్రభుత్వానికి ఉన్న తొలి ఆప్షన్. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసి, విచారణకు వచ్చేలా చూడటం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను రిజర్వేషన్లు పెంపు సందర్భంగా పాటించినట్లు చట్టపరంగా నిరూపించాల్సి ఉంటుంది. ఇందుకుగాను, బీసీ రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన సర్వే, బీసీ కమిషన్ ఏర్పాటు, ఆ కమిషన్ చేసిన అధ్యయనం, సిఫారసులను సుప్రీంకోర్టు ముందు ఉంచడం ద్వారా, తమకు అనుకూలంగా అంటే జీవో నెంబర్ 9పై స్టేను ఎత్తివేసేలా చేయడం మొదటి ఆప్షన్‌గా చెప్పవచ్చు.

ఆప్షన్ 2: పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడం

హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా



నిర్వహించాలనుకుంటే, పాత రిజర్వేషన్లనే అమలు చేస్తూ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగడం రెండో ఆప్షన్. లేదా ప్రభుత్వం దీనిపై సుప్రీంలో పిటిషన్ వేయకపోయినా, ఒకవేళ పిటిషన్ వేసినప్పటికీ జీవో నెంబర్ 9పై స్టే ఎత్తివేయకపోతే ఉన్న మరో ఆప్షన్... 42 శాతం రిజర్వేషన్లు బదులు, పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించడం. అప్పుడు ఈ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంటే 50 శాతం లోపు ఉండటం వల్ల లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దీనివల్ల హైకోర్టు తీర్పుకు కట్టుబడి ఉండటమే కాకుండా, కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు నిధులు అందే అవకాశం ఉంది. అయితే, ఈ ఆప్షన్ ప్రకరం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే, ప్రతిపక్షాలు, బీసీ సంఘాల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

ఆప్షన్ 3: గవర్నర్ ఆమోదం, చట్ట సవరణపై దృష్టి పెట్టడం

గవర్నర్ ఆమోదం లేకుండానే **మిగతా** 2లో

# కొలువుల జాతర..!

**హైదరాబాద్, అక్టోబరు 10:**తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యం ఇస్తోంది. గడిచిన ఏడాదిన్నర పాలనలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేసింది. అయితే దాని ప్రకారం నోటిఫకేషన్లు రావడం లేదు. ఈ తరుణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. సర్కార్ రెండు ఏళ్ల పాలన పూర్తి కాబోతున్న వేళ, ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయడానికి తెలంగాణప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే రెండు నెలల్లో సుమారు 25 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు సమాచారం.

**పోలీస్ విభాగానికే ప్రధాన ప్రాధాన్యత**

డీజీపీ శివధర్ రెడ్డి ప్రకారం, పోలీస్ శాఖలో దాదాపు 17,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, టెక్నికల్ సిబ్బంది, కమ్యూనికేషన్ విభాగం తదితర విభాగాలకు ఈ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు, ఆధునిక పోలీసింగ్ సదుపాయాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. విద్యా రంగంలో కొత్త అవకాశాలు టీచర్ రిక్రూట్‌మెంట్ (డీఎస్సీ)తో పాటు డైట్, డిప్యూటీ డీఈవో, బీఈడీ కాలేజీ లెక్చరర్లు, ఎస్‌ఈఆర్టీ పోస్టుల కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ఖాళీలు తగ్గించడంతోపాటు, నాణ్యతను మెరుగుపర్చే దిశగా ఈ నియామకాలు కీలకంగా మారే అవకాశం ఉంది.గ్రూప్ సేవల




నోటిఫికేషన్ల సన్నాహాల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్%-%1, గ్రూప్%-%2, గ్రూప్%-%3, గ్రూప్%-%4 నోటిఫికేషన్లకు కూడా తుది దశలో సన్నాహాలు పూర్తిచేస్తోంది. కొత్త సిలబస్, డిజిటల్ పరీక్షా పద్ధతి, పారదర్శక నియామక విధానంపై ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టబోతోంది. అభ్యర్థులకు ఇది చక్కని అవకాశం ఉద్యోగ నియామకాలు రాజకీయ హామీల సాకార రూపంగా మాత్రమే కాకుండా, నిరుద్యోగ యువతకు పెద్ద ఉపశమనం అవుతాయి. గత రెండేళ్లుగా నిలిచిపోయిన తాత్కాలిక నియామకాలు తిరిగి చోదక శక్తిగా మారవచ్చు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్, పీజీ, బీ.ఏడ్ అభ్యర్థులకు విస్తృత అవకాశాలు లభించే అవకాశం ఉంది.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారధ్యంలో జరుగుతుంది..**

**మాజీ ఎంపి అంజన్ తో మంత్రి పొన్నం భేటీ**

**హైదరాబాద్:**మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో సమావేశం అనంతరం మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించి ఎన్నికల్లో అందరినీ సంప్రదించిన తర్వాతనే అభ్యర్థి ఎంపిక ఉంటుంది. జూబ్లీహిల్స్ లో అంజన్ కుమార్ యాదవ్ పోటీ చేయాలని భావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం టికెట్ వేరే వాళ్ళకి కేటాయించింది. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, వివేక్,నేను వారి ఇంటికి వచ్చాం..వారి భవిష్యత్ పై మాట్లాడం.



అంజన్ కుమార్ యాదవ్ **మిగతా** 2లో

# ప్రత్యామ్నాయాలపై సర్కార్ దృష్టి

- మొదటి పేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు జీవో నెంబర్ 9ను జారీ చేయడంపై హైకోర్టులో వాదోపవాదాలు జరిగాయి. ఈ జీవోకు చట్టబద్ధ సవరణ చేయడం మరో ఆప్షన్ గా చెప్పవచ్చు. అంటే, బీసీ రిజర్వేషన్ల పెంపునకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ ద్వారా ఆమోదింపజేయడం, హైకోర్టు లేవనెత్తిన సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం ఈ ఆప్షన్‌లో భాగంగా చెప్పవచ్చు. జీవో ద్వారా కాకుండా శాసనసభ చేసిన చట్టం ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే చట్టపరమైన రక్షణ ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కొంత సమయం పట్టినా, ఈ ప్రక్రియ ద్వారా అనుకున్న రీతిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రయత్నించడం సరైన ప్రక్రియ. అయితే,



చట్టసభలో ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం అన్నది తెలంగాణ సర్కార్ చేతుల్లో లేని పని. ఈ ఆప్షన్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనడం మాత్రం సందేహాస్పదమే.అయితే, ఈ మూడు ఆప్షన్స్ కూడా సులువుగా ఎంచుకుని అమలు చేసే పరిస్థితి అయితే లేదు. కాకపోతే, సుప్రీంకోర్టు తలుపు తట్టే అవకాశాలు మాత్రం మెండుగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అన్నది కాంగ్రెస్ సర్కార్‌కు కేవలం చట్టపరమైన సవాల్ మాత్రమే కాదు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయడం, బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ప్రదర్శనకు కీలకం. బీసీ వర్గాల మద్దతు నిలుపుకోవడం ప్రధానం. అయితే, ప్రభుత్వం ఏ ఆప్షన్ ఎన్నుకుంటుంది, 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు ఎలా నిర్వహిస్తుందన్నది మాత్రం తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## అయినా కమలం ఎందుకో

# వెనుకబడింది..

- మొదటి పేజీ తరువాయి

ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. జయసుధ గతంలో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న గ్లామర్, ఎలైట్ వర్గాల ఓటర్లను, అలాగే సినీ అభిమానులను ఆకట్టుకోవడానికి బీజేపీ ఆమె అభ్యర్థిత్వాన్ని ఒక స్ట్రాటజీగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఆమె అభ్యర్థిత్వం ఖరారైతే, అది నిస్సందేహంగా ఎన్నికలకు కొత్త ఫ్లేవర్ తీసుకొస్తుంది. అయితే జయసుధ క్రిస్టియన్ కావడం, ఇటీవలే పార్టీలో చేరడం లాంటివి ఆమెకు మైనస్ కావచ్చు. ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవడం, హిందూత్వ నినాదాన్ని తీసుకెళ్లే అవకాశం ఉండకపోవడం లాంటివి జయసుధ అభ్యర్థిత్వాన్ని వెనక్కు నెట్టవచ్చు.బీజేపీ ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిలో కనిపిస్తోంది. అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం ద్వారా, చివరి నిమిషంలో ప్రచార పదును పెంచి, ప్రత్యర్థులు వ్యూహాలు మార్చుకోవడానికి సమయం లేకుండా చేయాలని భావిస్తూ ఉండొచ్చు. అయితే, అభ్యర్థి ఎంపిక విషయంలో అంతర్గత సమస్యే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు, వారి సామాజిక సమీకరణాలను బేరీజు వేసిన తర్వాత, అత్యంత బలమైన లేదా అత్యంత ప్రభావవంతమైన అభ్యర్థిని ఎంపిక చేయాలని బీజేపీ చూస్తుంది. జూబ్లీహిల్స్ పరిధిలోని ఓటరు వైవిధ్యాన్ని పరిగణలోకి తీసుకుని, జయసుధ లాంటి బలమైన గ్లామర్ అస్త్రాన్ని ఉపయోగించాలనుకోవచ్చు.అయితే అభ్యర్థి ఖరారులో జరుగుతున్న ఈ జాప్యం, బీజేపీకి ప్రతికూల అంశంగా మారే అవకాశం ఉంది. ప్రచారం కోసం సమయం తక్కువగా ఉంటుంది. అయితే, జయసుధ లాంటి సెలబ్రిటీని బరిలోకి దింపితే, ఆలస్యాన్ని అధిగమించి, ప్రజల్లో త్వరగా పట్టు సాధించే అవకాశం ఉంటుంది. మొత్తం మీద, ఉపఎన్నికలో సత్తా చాటాలంటే, బీజేపీ వెంటనే అంతర్గత సమస్యలను పరిష్కరించుకుని, వ్యూహాత్మకంగా అభ్యర్థిని




ప్రకటించి, ప్రచారాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

# నోరు జారుతున్న మంత్రులు..

- మొదటి పేజీ తరువాయి

ఆ కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చిన తనను పొన్నం ఒక జంతువుతో పోల్చి అమర్యాదగా మాట్లాడారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం తీరుపై మండిపడ్డారు. అయితే, తాను అడ్లూరిని ఏమీ అనలేదని, ఢిల్లీ పర్యటనకు టికెట్ బుక్ చేయని తన సిబ్బందిని ప్రస్తావిస్తూ ఆ పదం వాడానని పొన్నం వివరణ ఇచ్చారు.అయితే, ఇది ఇంతటితో ఆగలేదు. మరో మంత్రి వివేక్ కూడా తన పక్కన కూర్చోవడానికి ఇష్టపడడం లేదని, అందుకు కారణం తాను వచ్చిన సామాజిక వర్గమే అని అడ్లూరి హాట్ కామెంట్ చేయడం జరిగింది. ఈ వివాదం చివరకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వరకు చేరింది. ఇద్దరూ ఈ విషయాన్ని మరిచిపోయి కలిసి పని చేయాలని ఆయన చెప్పినా, ఈ విషయంలో పొన్నం తనకు క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి డిమాండ్ చేశారు. అయితే, మంత్రి అయినా, తన సిబ్బంది అయినా ఒక జంతువుతో పోల్చి తిట్టడం మాత్రం అనైతికమని పొన్నం వ్యాఖ్యలను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన తొందరపాటు వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక వర్గాల మధ్య వివాదంగా మారాయి. అయితే, దీన్ని హస్తం (కాంగ్రెస్) పెద్దలు ఎలా కట్టడి చేస్తారో వేచి చూడాలి.నాగార్జున సాగర్ పర్యటన కోసం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, మరో ఇద్దరు మంత్రులు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. అయితే, ఉదయం 9 గంటలకు వెళ్లాల్సింది, గంట ఆలస్యంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి రావడంతో ఆగ్రహించిన కోమటిరెడ్డి, బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి వెళ్లిపోయారు. ఇతర మంత్రులు ఫోన్ చేసినా కోమటిరెడ్డి వారి కాల్‌కు ప్రతిస్పందించలేదు. ఇది ఇద్దరి మధ్య బహిరంగ వాగ్వాదానికి దారి తీసింది.ఈ క్రమంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి, "ప్రభుత్వ



వనరులను ఇష్టానుసారం వాడుకోకూడదు. కొందరు అతిగా ప్రవర్తిస్తున్నారు" అంటూ కోమటిరెడ్డిని ఉద్దేశించి పరోక్ష విమర్శలు చేశారు. దీనికి స్పందించిన కోమటిరెడ్డి, "ప్రభుత్వ వనరులను వాడుకునే హక్కు మాకు ఉంది. దీనిపై కొందరు అనవసరంగా రచ్చ చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఇలా నల్గొండ జిల్లాలోనూ, క్యాబినెట్‌లోనూ ఇద్దరు సీనియర్ మంత్రుల మధ్య ఆధిపత్య పోరుకు ఈ ఘటన నిదర్శనమైంది.రాజకీయ విమర్శల్లో భాగంగా కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో తీవ్ర దుమారం లేపాయి. సినీ నటుడు నాగార్జున, నటి సమంతపై కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వారు తీవ్రంగా ప్రతిస్పందించడం జరిగింది. సమంత విడాకులకు కారణం కేటీఆర్ అంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై సినీ పరిశ్రమ కూడా తీవ్ర స్థాయిలో తన ప్రతిస్పందన తెలియజేసింది. కొండా సురేఖ వ్యాఖ్యలను తప్పుబడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అంతే కాకుండా, కేటీఆర్ దీనిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ లీగల్ నోటీసులు కూడా పంపడం జరిగింది. ఈ క్రమంలో, తన వ్యాఖ్యలను కొండా సురేఖ బహిరంగంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ వివాదం తొందరపాటు వ్యాఖ్యల ఫలితంగా చెప్పవచ్చు.మంత్రుల మధ్య వివాదాస్పద వ్యాఖ్యలు ఇలా ఉంటే, ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరినా ఉప ఎన్నికలు వచ్చేది లేదని అన్నారు. అయితే, కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ చేస్తోన్న సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది.ఈ వ్యాఖ్యలు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను అపహాస్యం చేస్తున్నాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించింది. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సీఎం వ్యాఖ్యలు చేయకూడదని హితవు పలికింది. సుప్రీంకోర్టు స్పందనతో సీఎం రేవంత్ రెడ్డి తిరిగి అసెంబ్లీలో తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేయడం జరిగింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా మాట్లాడకూడదన్న అంశం ఈ వివాదాస్పద వ్యాఖ్యల ద్వారా అర్థం అవుతోంది.విమర్శలు, సూచనలు, అభిప్రాయాలు ఏవైనా తొందరపాటుతనంతో చేస్తే అది పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగిస్తాయనడానికిపై ఉదంతాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఇది పాలనపైనా, పార్టీ ఎదుగుదలపైనా ప్రభావం చూపుతోంది. అంతే కాకుండా, కొందరు రాజకీయ నేతల రాజకీయ జీవితాలు సమాప్తమైన ఘటనలు సమకాలీన రాజకీయాల్లోనూ ఉన్నాయి. అందుకే, ఆచి తూచి మాట్లాడిన నేతలకే గౌరవం దక్కుతుంది.

## కాంగ్రెస్ ప్రయత్నాలు ఆర్గానిక్ అని

# బీసీలు నమ్ముతారా?

- మొదటి పేజీ తరువాయి

అధికారాన్ని చెలాయించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన రేవంత్ దాన్ని అమలు చేసేందుకు ఉన్న మార్గాలన్నీ ప్రయత్నించారు. కానీ అలా అమలు చేయడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం రాజ్యాంగ సవరణ. అలా చేయాలంటే కేంద్రంలో రాహుల్ ప్రధాని కావాలి. ఇప్పుడు కాలేదు. అందుకే అవకాశం లేదు. కానీ రేవంత్ ఇచ్చిన హామీని ఎలాగోలా అమలు చేయాలని,లేని దారులతో ప్రయత్నిస్తున్నారు.అది మరింత పీట ముడికి కారణం అవుతోంది.

**కాంగ్రెస్ ప్రయత్నాలు ఆర్గానిక్ అని బీసీలు నమ్ముతారా?**

బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ఆర్గానిక్ అని బీసీలు నమ్ముతారా అన్న ప్రశ్నపైనే ఇప్పుడు ఆ పార్టీకి ఆదరణ ఉంటుందా..వారంతా వ్యతిరేకమవుతారా అన్నది తేలాల్సి ఉంది. రిజర్వేషన్లు సాధ్యం కాదనుకున్నప్పుడు ఏదో విధంగా ప్రజలకు సర్దిచెప్పాలి. వీలైనంత వరకూ ఆ ప్రయోజనాలు అందించే ప్రయత్నం



చేయాలి. కానీ చెల్లని జీవోలతో పోరాటం చేస్తే ప్రయోజనం కష్టం. కాంగ్రెస్ ఇచ్చిన జీవో చెల్లుతుందని కనీస అవగాహన ఉన్న ఒక్కరు కూడా చెప్పలేరు. స్వయంగా రేవంత్ కూడా బీసీల రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించిన తర్వాత జీవోలతో ఎలా ఇచ్చేస్తారని ప్రజలు అనుకుంటారు?అయితే తమ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి ఉందని కాంగ్రెస్ నేతలు గట్టిగా ప్రచారం చేస్తున్నారు. ప్రజలు నమ్ముతారా లేదా అన్నదానిపైనే తదుపరి పరిణామాలు ఉంటాయి.

**లేనిపోని వివాదాన్ని పెద్దది చేసుకోవడమే!**

రిజర్వేషన్ల రాజకీయాలు ఎప్పటికైనా రివర్స్ అవుతాయి. కులగణన వల్ల కాంగ్రెస్ పార్టీకి మైలేజీ వచ్చిందో..మైనస్ అయిందో అంచనా వేయడం కష్టం. బీసీలు సమాన అవకాశాలు కోరుతున్నారు. రాజకీయ పరంగా అవకాశాలు కోరుతున్నారు. రిజర్వేషన్ల పేరుతో వారిని రెచ్చగొట్టడం మాత్రం..రివర్స్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆ అంశాన్ని చాలా అంటే చాలా పెద్దదిగా చేసుకుంది. బీసీలు కాంగ్రెస్ ను ఎలా చూస్తారన్నదే ఆ పార్టీకి కీలకం. తేడా వస్తే చాలా నష్టపోవాల్సి ఉంటుంది.

## కార్పొరేషన్ లో పట్టు వయా ఉపఎన్నిక

- మొదటి పేజీ తరువాయి

గుర్తించింది. ఈ సమయంలో టీడీపీ మద్దతు తీసుకుంటే, అది ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థికి నష్టం చేకూరుస్తుందని, ఓటర్లు దూరం జరిగే అవకాశం ఉంటుందని బీజేపీ భావించింది. అందుకే టీడీపీ మద్దతు తమకు అక్కర్లేదని, ఒంటరిగానే బరిలోకి దిగుతామని చెప్పినట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇతరుల మద్దతుపై ఆధారపడకుండా, సొంత బలంతోనే విజయం సాధించాలనే సంకేతాన్ని బీజేపీ ఇవ్వదలుచుకున్నట్లు తెలుస్తోంది.బీజేపీ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాకపోవడంతో టీడీపీ నాయకత్వం డీలా పడినట్లు సమాచారం. అలాగని ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం లేదు. మంగళవారం ఉండవల్లిలో టీటీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం సందర్భంగా ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. బీజేపీ మద్దతు కోరితే ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని, లేకుంటే తటస్థంగా ఉండాలని పార్టీ కేడర్ కు ఆయన సూచించారు. అలాగే, ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.బీజేపీకి మద్దతు ఇవ్వడం ద్వారా తెలంగాణలో కూడా ప్రభావం చూపించాలని టీడీపీ భావించింది. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కొన్ని సీట్లయినా గెలుచుకోవడం ద్వారా ప్రభావం చూపించాలనని చంద్రబాబు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. కానీ, బీజేపీ తమ మద్దతును తిరస్కరించడంతో ఆయన వ్యూహం బెడిసికొట్టినట్లయింది.

**పోటీకి దూరం**

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉంటుందని అధికారికంగా ప్రకటించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయరాదని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. పోటీకీ పార్టీ శ్రేణులు సమాయత్తంగా లేరన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఉప ఎన్నికల్లో ఏ పార్టీకీ మద్దతు ఇవ్వరాదని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయి కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నందున బీజేపీ కోరితే జూబ్లీహిల్స్‌లో మద్దతు విషయం ఆలోచిద్దామని చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వాన్ని అందించేవారికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని తెలంగాణ టీడీపీ నాయకులకు స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత కమిటీల నియామకాలు పూర్తిచేసుకుని కార్యక్రమాలు పెంచాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదుగుదాం, ఇందుకోసం సంస్థాగతంగా బలోపేతం కావడం ముఖ్యం. అన్ని స్థాయిల్లో కమిటీలను పూర్తిచేయండి. ఎప్పటికప్పుడు నేను కూడా దిశానిర్దేశం చేస్తా అని చంద్రబాబు అన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. రెండు సార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ,రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడుగా పని చేశారు. కరోనా సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ఆయన కూడా కరోనా బారిన పడ్డారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ యాదవ్ పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారు.. వారి హయాంలో నగరంలో



పార్టీ మరింత అభివృద్ధి చెందేలా ముందుకు పోతున్నాం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారు. జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారథ్యంలో జరుగుతుంది.. ఆయన నేతృత్వంలో ముందుకు పోతున్నాం. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంజన్ కుమార్ యాదవ్ తో మాట్లాడారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తారు. అంజన్ కుమార్ యాదవ్ ముందుండి ఎన్నికల్లో ఈ కార్యక్రమాలు తీసుకుంటారు. మా పార్టీ నియంతృత్వం కాదు.. బయటికి స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అంజన్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ లో గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారు. రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే మా నాడు లక్ష్యమని అన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..



- మొదటి పేజీ తరువాయి

కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 %బూ% ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్..**

ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపారు.

**ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..**

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఎన్నికల స్టే పై ఆందోళన వద్దు



**రెండు రోజుల్లో ఎన్నికలపై రానున్న స్పష్టత.**

**వనపర్తి:**అవసరమైతే పార్టీ పరంగా 42 శాతం %దీజ% రిజర్వేషన్ తోనే ముందుకెళ్తాం.కోట్ల రూపాయలు ప్రజలకు బాకీ పడ్డ నాయకులే నేడు బాకీ కార్డులు ప్రదర్శించడం విడ్డూరం. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రం ప్రజలకు బాకీబడ్డ బడా చోరులు మీరు,బీసీ రిజర్వేషన్ పట్టించుకోని %దీ=ూ, దీఫ్రీ% నేడు నీతులు చెప్పడం సిగ్గుచేటు,8 మంది ఎంపీలు ఉన్న %దీఫ్రీ% క్యాబినెట్లో బిసి ప్రస్తావన తేని బిజెపికి ఓటేస్తే వృధానే,తెలంగాణ రాష్ట్రంలో %దీ=ూ, దీఫ్రీ% లను బొంద పెట్టి ఇంటికి పంపింది కాంగ్రెస్ .నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు , తూడి మేఘారెడ్డి.స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక స్టే నుచూసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఆశావాహులు ఎవరుఆందోళన చెందవద్దని ఇందుకు సంబంధించి పార్టీపరమైన స్పష్టత రెండు రోజుల్లో రాబోతోందనిఅవసరమైతే పార్టీ పరంగా 42% బీసీ రిజర్వేషన్లుఅమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధంగా ఉందని వనపర్తి శాసనసభ్యులు .తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.గురువారం వనపర్తి పట్టణంలోని %=+% గార్డెన్స్ లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నవంబర్ 30 2023 రోజున జరిగిన %మీూ, వీూ% ఎన్నికల్లో, తెలంగాణ రాష్ట్రంలో %దీ=ూ, దీఫ్రీ% పార్టీలను కాంగ్రెస్ పార్టీ బొంద పెట్టిందని.నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లోను వాటికి గుండు సున్నానే మిగులుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేడు బాకీ కార్డులంటూ ఓట్ల రాజకీయం చేస్తున్న కొందరు నాయకుల తీరు విచిత్రంగా ఉందన్నారు.2014 న మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని %దీ=ూ% ప్రభుత్వానికి అప్పగిస్తే నేడు 8 లక్షల కోట్ల అప్పులు చేసి బాకీ పడ్డ బ్రష్టులు నేడు బాకీ కార్డుల గురించి మాట్లాడడం.హాస్యాస్పదమన్నారు.వనపర్తిలో అభివృద్ధి పనులు అంటూ చెరువు కట్టలపై, భూకబ్జాలపై దోచుకున్న దొంగలు మీరు.నేడు వనపర్తి ప్రజలకు కోట్ల రూపాయలు బాకీపడ్డ బడా చోరులు మీరనీ ఎమ్మెల్యే విమర్శించారు నాడు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే మీకు నేడు బెంజు కార్లలో తిరిగే అంత ధనం ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు వివరించాలంటూ సవాలు విసిరారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా.నిలుస్తుందని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ రుణమాఫీ లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా ఉందన్నారు.

# శ్రీ స్వామి బ్రహ్మోత్సవాలకు రంగుల అద్దుతున్న దృశ్యం



**చిన్న చింతకుంట అక్టోబర్ 10 :**దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో ఏడుకొండల మధ్య వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి ఈనెల చివరిలో బ్రహ్మోత్సవాలు ఉన్నందున శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంతో పట్టు వివిధ ఆలయాలు మెట్లు కు వేగవంతంగా రంగులు అద్దుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి జిల్లా అధికారుల ఆదేశానుసారం గా ఎప్పటికప్పుడు ఆలయ పాలకమండలి చైర్మన్ జి, గోవర్ధన్ రెడ్డి, ఆలయ నిర్వహణ అధికారి మదినేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

# మంత్రి ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ



**దేవరకద్ర, అమరచింత అక్టోబర్ 10** రెండేండ్ల కాంగ్రెస్ అసమర్థ పాలన చూసి మళ్లి బి ఆర్ ఎస్ పార్టీ చిట్టెం రామ్మోహన్ రెడ్డి నాయకత్వాని బలపరుస్తు అమరచింత మండలం నందిమల్ల గ్రామనికి చెందిన 25 మంది శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షం లో తిరిగి బి ఆర్ ఎస్ పార్టి లో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో అమరచింత, ఆత్మకూర్ మండలం నాయకులు నందిమళ్ల గ్రామ నాయకులు పాల్గొనారు.

## హైడ్రా ఎంట్రీతో

# అక్రమార్కులు పరార్

**రూ. 750 కోట్ల విలువైన భూమి స్వాధీనం**




**హైదరాబాద్, అక్టోబరు 10:**హైదరాబాద్‌లో మరోసారి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంది హైడ్రా. బంజారాహిల్స్‌లో షేక్‌పేటలో ఈ 750 కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించింది. మొన్నటి వరకు అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టిన హైడ్రా ఇప్పుడు కబ్జాకు గురైన భూములపై ఫోకస్ చేసింది. ఓవైపు చెరువుల పునరుద్ధరణ, మరోవైపు కబ్జాభూముల స్వాధీనంతో ప్రజలన ప్రశంసలు అందుకుంటోంది. బంజారాహిల్స్‌లో కబ్జాకు గురైన స్థలంలో ఉన్న ఆక్రమణలను హైడ్రా ఇవాళ తొలగించింది. అక్రమార్కుల చెరలో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. దాదాపు రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. షేక్‌పేట మండలం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి షెడ్‌లు వేసుకున్నారు. వాటిని తలగించింది హైడ్రా.ఇప్పుడు స్వాధీనం చేసుకున్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో జలమండలికి 1.20 ఎకరాలను గతంలోనే ప్రభుత్వం కేటాయించింది. 1.20 ఎకరాలతోపాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెళ్లాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతోపాటు వేటకుక్కలను కాపలాగా పెట్టారు. కోర్టులో వివాదం ఉంటుండగా మొత్తం 5 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకొని అందులో షెడ్డులు నిర్మించుకొని పహరా పెట్టారు. ప్రభుత్వ భూమిలోనే అడ్డా వేసుకొని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. అనేక నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు వాటర్ రిజర్వాయర్ నిర్మించాలని జలమండలి ప్రయత్నాలను కూడా పార్థసారథి అడ్డుకున్నారు. ఇన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్న పార్థసారథి, కబ్జాకు గురైన భూమి గురించి హైడ్రాకు ఫిర్యాదు చేసిన జలమండలి, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా కబ్జాదారులను పరుగులు పెట్టించింది. అక్కడ ఆక్రమణలు తొలగించి భూమిని అధికారులకు అప్పగించింది. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేసిన పార్థసారథిపై కేసులు పెట్టింది. పార్థసారధిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 4 క్రిమినల్‌ను రెవెన్యూ, జలమండలితో పెట్టించింది. వాస్తవానికి 403 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఉంటే 403/52 బై నంబర్ వేసి పార్థసారథి ఆక్రమణలకు పాల్పడినట్టు నిర్ధారించింది హైడ్రా. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్టు నిర్ధారించుకుంది. షేక్పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగించింది. పార్థసారథి వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్డులను తొక్కిపెట్టి పూడ్చేసింది. 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది.

## మచాడోకు 2025

# నోబెల్ శాంతి బహుమతి

**వెనిజులా ప్రజల హక్కుల కోసం పోరాడినందుకు పురస్కారం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:**మారియా కారినా మచాడోకు 2025 నోబెల్ శాంతి బహుమతి – వెనిజువెలా ప్రజల హక్కుల కోసం పోరాడినందుకు పురస్కారం నార్వే నోబెల్ కమిటీ 2025 నోబెల్ శాంతి బహుమతిని మారియా కారినా మచాడోకు ఇచ్చింది. వెనిజువెలా ప్రజల హక్కుల కోసం డిక్టేటర్‌షిప్‌నకు వ్యతిరేకంగా న్యాయమైన, శాంతియుత పోరాటానికి గుర్తుగా ఈపురస్కారం లభించింది. దక్షిణ అమెరికా దేశం వెనిజులాలో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజల ప్రజాస్వామిక హక్కుల పునరుద్ధరణ కోసం నిరంతరం పోరాడుతున్న ప్రముఖ ప్రతిపక్ష నాయకురాలు మారియాకొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి లభించింది. నార్వేజియన్ నోబెల్ కమిటీ చేసిన ఈ ప్రకటన యావత్ లాటిన్ అమెరికాలోని ప్రజాస్వామిక పోరాటాలకు గొప్ప ప్రేరణగా నిలిచింది. ప్రజాస్వామ్యం నుంచినియంతృత్వానికి జరుగుతున్న పరివర్తనలో న్యాయమైన, శాంతియుత మార్పు కోసం ఆమె చూపిన నిబద్ధత, ఆమె పోరాట స్ఫూర్తిని గుర్తిస్తూ ఈ చారిత్రాత్మక గౌరవాన్ని ప్రకటించారు.ఒక ఇంజనీర్‌గా ప్రజాజీవితాన్నిమొదలు పెట్టిన మారియా కొరినా మచాడో నిరంకుశత్వానికి సవాలు విసిరారు. 58 ఏళ్ల మారియా కొరినా మచాడో కేవలం రాజకీయ నాయకురాలు మాత్రమే కాదు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పట్ల ఆమెకున్న అపారమైన నిబద్ధత కారణంగా ఆమె దేశ రాజకీయాల్లో "వెనిజులా ఐరన్ లేడీ"గా సుస్థిర స్థానాన్ని సంపాదించారు. మచాడో రాజకీయ ప్రయాణం 2002లో స్టార్ట్ అయ్యింది. ఆ సంవత్సరంలో ఆమె "సూమతే" అనే ఎన్నికల పర్యవేక్షణ సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఆమె నికోలస్ మదురో పాలనకు వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఆమె రాజకీయాలలోకి వచ్చిన దశాబ్దకాలంలోనే ప్రజల మద్దతు కూడగట్టారు. 2010లో ఆమె రికార్డు స్థాయి ఓట్లతో జాతీయ అసెంబ్లీ సభ్యురాలిగా ఎన్నికై, 2011 నుంచి 2014 మధ్యకాలంలో వెనిజులా జాతీయ అసెంబ్లీలో ఉన్నారు. 2012 అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసినప్పటికీ ఓడిపోయారు.క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే మచాడోకు ఉన్న ప్రత్యేకత. 2023లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో అద్భుతమైన విజయం లభించింది. ఏకంగా 92% ఓట్లతో ప్రతిపక్షాల తరపున అధ్యక్ష అభ్యర్థిగా గెలుపొందారు. అయితే, నిరంకుశ పాలన ఆమెకు వచ్చిన ప్రజాదరణ చూసి వణికిపోయింది. అంతే కుట్రలు మొదలయ్యాయి. 2023లోనే కంట్రోలర్ జనరల్ ద్వారా మచాడోను 15 ఏళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హురాలిగా ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని 2024 జనవరిలో సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కోల్పోయారు. అక్కడితో ఆగిపోలేదు. ఆమె దేశంలో కూడా ఉండేందుకు అర్హురాలు కాదని కూడా నిషేధం విధించారు. ఇన్ని వేధింపులు వస్తున్నప్పటికీ మచాడో తన పంథాను వదులుకోలేదు. పోరాటంలో వెనక్కి తగ్గలేదు. తన తరపునఎడ్మండో గొంజాలెజ్ఉర్రుటియాను ప్రతిపక్షాల తరపున అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి పెట్టారు. అయితే పరిస్థితిని ముందే గమనించిన మదురో 28 జులై, 2024లో తన విజయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇది చెల్లదనిప్రతిపక్షాలు ఆందోళనబాట పట్టాయి. ఆ తర్వాత మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఎన్ని నిర్బంధాలు ఉన్నా ఎన్ని విధాలుగా ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిన తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల హక్కుల కోసంపోరాటం చేశారు మచాడో. అందుకే ఆమెకు నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు. నిర్బంధంలో కూడా వెనక్కి తగ్గని స్వభావానికి ప్రపంచ అత్యున్నత పురస్కారం వరించింది. ప్రజల కోసం పలు మార్లు జైలుకు కూడావెళ్లి వచ్చారు. మదురో పాలన వెనుజులాకు మాత్రమే కాకుండా దానికి ఆనుకొని ఉన్న అన్ని దేశాలకు పెను ముప్పుగా ఆమె అభివర్ణిస్తూ వచ్చారు. అయితే ఎప్పుడు కూడా ఆమె ప్రపంచ దేశాల మద్ధతు కోరలేదు. కానీప్రజాస్వామ్య పాలన కోసం పని చేయాలని మాత్రమే కోరుతున్నారు. ఏ ప్రజాస్వామ్య దేశానికైనా తమ నిర్ణయాలు తాము తీసుకునే స్వేచ్ఛ ప్రజలకు ఉండాలని కోరుతుంటున్నారు. నోబెల్ శాంతి బహుమతి ప్రకటనకు ముందే ఆమెకు చాలా అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. కౌన్సిల్ ఆఫ్ యూరప్ 2024లో వాక్లవ్ హావెల్ మానవ హక్కుల పురస్కారం ఇచ్చింది. అదే ఏడాది సఖరోవ్ బహుమతిని ఎడ్మండో గొంజాలెజ్‌తోకలిసి అందుకున్నారు. 2019లో లిబరల్ ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ప్రైజ్ దక్కింది. 2018లో బీబీసీ ప్రకటించిన 100 అత్యంత ప్రభావవంతమైన మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. బహుమతి గ్రహీతలకు మూడుప్రధాన గుర్తింపులు అందుతాయి. వినూత్న కళాత్మకతతో రూపొందించిన నోబెల్ డిప్లొమా, ప్రత్యేక రూపకల్పనతో కూడిన నోబెల్ పతకం, 10 మిలియన్ స్వీడిష్ క్రోనా (సుమారు రూ. 7.3 కోట్లు) నగదు బహుమతిఇస్తారు. ఒకరి కంటే ఎక్కువ మంది విజేతలు ఉన్నప్పుడు, ఈ నగదు బహుమతి వారందరి మధ్య సమానంగా పంచుతారు.నోబెల్ బహుమతికి మచాడోను ఎవరు నామినేట్ చేశారు?మచాడో నోబెల్ శాంతి బహుమతికి ఇన్‌స్పిరా అమెరికా ఫౌండేషన్ నామినేట్ చేసింది. నాలుగు యూనివర్శిటీల రెక్టర్లతో కలిసి 2024 ఆగస్టు 16న నామినేట్ చేసింది. ఫ్లోరిడా నుంచి యూఎస్ లెజిస్లేటర్లు దీనికి మద్ధతు ప్రకటిస్తూ ఆగస్టు 26న లేఖ రాశారు.

# బీహార్ పై అన్ని పార్టీలు గురి

**పాట్నా, అక్టోబరు 10:**బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలనుఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయిఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్ జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానంలో మార్పు ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్‌జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది.మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉండకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు. గుర్తింపు కార్డుతో ప్రత్యక్ష ముఖచిత్రం సరిపోలిన తర్వాతే ఓటు వేయాలని కొత్త విధానం. దీంతో ఫేక్ ఓటింగ్, ఐడెంటిటీ మోసాలను అరికట్టే అవకాశం ఉంది. ఇది బిహార్‌లో విజయవంతమైతే దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు ఓటరు గుర్తింపు జాబితాలో అభ్యర్థుల ఫొటోలు బ్లాక్%-%అండ్%-%వైట్ స్థానంలో కలర్ రూపంలో ఉండనున్నాయి. దీనివల్ల గుర్తుపట్టడం సులభం. ఈసీ తీసుకువచ్చిన 17 మార్పులు ఈ విధానాలు విజయవంతమైతే, బీహార్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల నిజమైన హక్కులను రక్షించే కొత్త ఎన్నికల ప్రమాణంగా నిలుస్తాయి. ముఖ్యంగా నిరంతర వెబ్‌కాస్టింగ్, పోస్టల్ ఓట్ల క్రమబద్ధత, బుర్కా ధ్రువీకరణ ఇవి ఓటు ప్రక్రియలో పరివర్తనాత్మక మార్పులు.

## సంపాదకీయం

# సంప్రదాయానికి ప్రతీక కొబ్బరి

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహిస్తారు. జీవన వృక్షం అని ప్రసిద్ధి చెందిన కొబ్బరి చెట్టు ప్రాధాన్యతను చాటడం, దాని ఆధారంగా జీవనోపాధి సాగిస్తున్న కోట్లాది మంది రైతుల కృషిని గుర్తించడం, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడడం ఈ దినోత్సవం వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఆసియా పసిఫిక్ కొబ్బరి సమాజం అనే అంతర్జాతీయ సంస్థ 1999లో స్థాపించ బడింది. దీనిని పురస్కరించుకుని 2009లో మొదటి.సారిగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపు కున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది సెప్టెంబర్ 2న దీన్ని గుర్తుగా పాటిస్తున్నారు. ఈ సంస్థలో ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన 18 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. కొబ్బరి పంట ఉత్పత్తి, వినియోగం, అంతర్జాతీయ మార్కెట్ విస్తరణ, రైతుల ఆదాయాభివృద్ధి లక్ష్యాలతో ఈ వేదిక ఏర్పడింది. కొబ్బరి చెట్టును కల్పవృక్షం అని పిలవడానికి కారణం దాని ప్రతి భాగం ఉపయోగకరమై ఉండడమే. వేర్లు, కాండం, ఆకులు, పండు అన్నీ మానవ జీవితానికి ఉపయోగ పడతాయి. కొబ్బరి నీరు సహజమైన ఎలక్ట్రోలైట్‌లకు నిలయం. 100 మిల్లీ లీటర్ల కొబ్బరి నీటిలో సుమారు 19 క్యాలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 250 మిల్లీ గ్రాముల పొటాషియం, 25 మిల్లీ గ్రాముల సోడియం ఉంటాయి. క్రీడాకారులకు, శ్రమతో జీవించే వారికి ఇది సహజ శక్తినిస్తుంది. కొబ్బరి నూనెలో 90 శాతం మధ్యస్థ శృంఖల కొవ్వు ఆమ్లాలు (%వీజుం%) ఉంటాయి. వీటిలో లౌరిక్ ఆమ్లం శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొబ్బరి పాలు విటమిన్ సి, ఇ, బి కంప్లెక్స్, ఇనుము, మగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలతో నిండిపోయి ఉంటాయి. కొబ్బరి తురుము మిఠాయిలు, వంటకాల్లో రుచిని పెంచడమే కాకుండా అధిక ఫైబర్‌తో జీర్ణక్రియకు తోడ్పడుతుంది. కొబ్బరి చెట్టు ఆకులను గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పుల కోసం, చాపలు, ముట్టెలు తయారీకి ఉపయోగిస్తారు. పీచు నుండి తాడులు, గోనె సంచులు, పరుపులు, బ్రష్‌లు తయారవుతాయి. తాటి కాండంతో గృహోపకరణాలు, ఫర్నిచర్ తయారు చేస్తారు. చిప్పలను బయోమాస్ ఇంధనంగా వినియోగిస్తారు. కొబ్బరి చెట్టు వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అమూల్యమైన వనరుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 6.3 కోట్ల మెట్రిక్ టన్నుల కొబ్బరి ఉత్పత్తి అవుతుంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భారతదేశం మూడు ప్రధాన ఉత్పత్తి దారులు. వీటి లోనే ప్రపంచ ఉత్పత్తిలో 70 శాతం వస్తుంది. భారత దేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు. 2023 గణాంకాల ప్రకారం దేశంలో 21 లక్షల హెక్టార్లకు పైగా కొబ్బరి సాగు విస్తరించి ఉంది. సంవత్సరానికి సుమారు 1.9 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. కేరళ ఒక్కదాని లోనే దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వస్తుంది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గోవా కూడా ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాలు. దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా కొబ్బరి ఆధారిత జీవనోపాధిపై ఆధారపడి ఉన్నారు. కొబ్బరి ఉత్పత్తుల ద్వారా భారత దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. కోయిర్ ఉత్పత్తులు, కొబ్బరి నూనె, ఎండు కొబ్బరి, కొబ్బరి నీటితో తయారైన పానీయాలు, హ్యాండ్‌క్రాఫ్ట్ ఎగుమతుల్లో ప్రధాన భాగం. కేవలం కోయిర్ ఉత్పత్తుల ద్వారానే 2022%-%23 ఆర్థిక సంవత్సరంలో సుమారు 4,340 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయి. ఈ పరిశ్రమలో లక్షలాది మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. అయితే కొబ్బరి పరిశ్రమకు సవాళ్లు తక్కువ కావు. దేశ వ్యాప్తంగా పంటలో 30 శాతం చెట్లు వయసు పైబడినవే. దిగుబడి తగ్గిపోవడం సహజం. కొత్తగా నాటే మొక్కలకు ప్రోత్సాహక పథకాలు అవసరం. కొబ్బరి చెట్లకు రూట్ విల్ట్, బ్లాక్ హెడ్, కీటకాల దాడి వంటి వ్యాధులు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. మార్కెటింగ్ సౌకర్యాల లేమి, శ్రామికుల కొరత రైతుల సమస్యలలో ముఖ్యమైనవి. ఒక చెట్టుపైకి ఎక్కి కాయలు కోయగల నైపుణ్యం కలిగిన శ్రామికులు రోజురోజుకూ తగ్గిపోతున్నారు. దీంతో రైతులు అధిక ఖర్చులు పెట్టాల్సి వస్తోంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం ఈ సమస్యలను గుర్తించడానికి, వాటి పరిష్కార మార్గాలను చర్చించడానికి ఒక మంచి వేదిక. ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన థీమ్ ప్రకటించి రైతుల ఆదాయాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు, సాంకేతికత వినియోగం, మార్కెట్ విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారిస్తారు. కొబ్బరి పరిశ్రమ భవిష్యత్తు స్థిరంగా ఉండాలంటే పంట సంరక్షణ, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. ఇది జీవనానికి, ఆర్థికాభివృద్ధికి, ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. కోట్లాది మంది రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, ఈ వనరును భావి తరాలకు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతి మనకు ప్రసాదించిన ఈ కల్ప వృక్షాన్ని కాపాడు కోవడం ద్వారానే గ్రామీణాభివృద్ధి, స్థిరమైన జీవన విధానం సాధ్యమవుతుంది.

## మరి తమిళనాడులో

# 69% రిజర్వేషన్లు ఎలా

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. న్యాయస్థానాల ముందు ఈ విషయంలో పోరాడాల్సిన పరిస్థితి ఉంది. ఇందుకు కారణం, ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రధానమైనది. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలు లేదు అని ఆ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్ల అమలును మోకాలొడ్డుతోంది. అయితే, తమిళనాడు రాష్ట్రంలో మాత్రం 50 శాతం మించి రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 1. తమిళనాడులో ప్రస్తుతం 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:2. వెనుకబడిన తరగతులు 30%(దీనిలో బీసీ ముస్లింలకు 3.5% అంతర్గత రిజర్వేషన్ ఉంది)3. అత్యంత వెనుకబడిన తరగతులు/డీనోటిఫైడ్ కమ్యూనిటీలు - 20%4. షెడ్యూల్డ్ కులాలు - 18%షెడ్యూల్డ్ తెగలు - 1% మొత్తం రిజర్వేషన్లు - 69%తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల అమలు వెనుక సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అక్కడి సామాజిక న్యాయ పోరాటం, అక్కడి రాజకీయ నేతలలో ఉన్న సంకల్పం, చట్టపరమైన వ్యూహాలను వారు అనుసరించడం వల్ల 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమైంది. ఈ పూర్వాపరాల్లోకి వెళితే, తమిళనాడుపై ద్రవిడ ఉద్యమ ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ రిజర్వేషన్ల డిమాండ్ చరిత్ర 1920ల నుంచి ఉంది. దీని లక్ష్యం ఒక్కటే: బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత కల్పించడం.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మద్రాస్ రాష్ట్రంలో రిజర్వేషన్లు క్రమక్రమంగా పెరగడం ప్రారంభించాయి. 1971ల నాటికి అప్పటి డీఎంకే ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 25 శాతం నుంచి ఒక్కసారిగా 31 శాతానికి పెంచింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 16 నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో 1971ల నాటికి తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 49 శాతానికి చేరాయి. ఆ తర్వాత 1980ల నాటికి ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 31 శాతం నుంచి 50 శాతానికి పెంచడం జరిగింది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల మొత్తం రిజర్వేషన్ల శాతం 68 శాతానికి చేరింది. ఆ తర్వాత 1989లో డీఎంకే




ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా మరో 1 శాతం రిజర్వేషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది .( అంతకు ముందు ఎస్సీ,ఎస్టీలకు కలిపి రిజర్వేషన్లు ఉండేవి) ఇలా తమిళనాడులో రిజర్వేషన్ శాతం 69 శాతానికి చేరింది.అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి, 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు) లో సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అరుదైన, అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తీర్పులో పేర్కొంది. ఇది తమిళనాడులో అప్పటికే అమలు అవుతున్న 69 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంది. అయితే, 69 శాతం రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేసేందుకు తమిళనాడు రాజకీయ నేతలు రాజకీయ చతురతను ప్రదర్శించారు. నాటి తమిళనాడు సీఎం జయలలిత వ్యూహాత్మకమైన తీరులో వ్యవహరించింది.ఇందిరా సాహ్నీ కేసు తీర్పుతో తమిళనాడు రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో జయలలిత ప్రభుత్వం తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని తెచ్చింది. 1994 తమిళనాడు శాసన సభలో చట్టం - 45 ను ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ఆ తర్వాత 69 శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ రక్షణ కల్పించే దిశగా అడుగులు వేసింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల అమలును జయలలిత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సాయంతో చేర్పించగలిగింది. ఇందుకు 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో 69 శాతం తమిళనాడు రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాలు సమీక్షించలేవు. ఇలా తమిళనాడు రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించబడింది. ఈ కారణంగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటకూడదని సుప్రీం తీర్పు ఇచ్చినప్పటికీ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.రాజకీయ బేరసారాలు: ఈ రాజ్యాంగ సవరణను చేయించడానికి అప్పటి ముఖ్యమంత్రి జయలలిత, కేంద్రంలో పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చారు. తమిళనాడులో కాంగ్రెస్-ఏఐఏడీఎంకే కూటమి బలమైనదికావడంతో, ఈ రాజ్యాంగ సవరణకు అప్పటి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వక తప్పలేదు. రాజకీయ అనివార్యత కారణంగానే 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు రిజర్వేషన్ చట్టం ను 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది.జయలలిత ఒత్తిడికి తలొగ్గిన పీవీ: 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ - అన్నాడీఎంకే తమిళనాడులో పొత్తు పెట్టుకుని అద్భుత ఫలితాలను సాధించాయి. ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు పార్లమెంట్‌లో తన ప్రభుత్వ మెజార్టీ కోసం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఏ మాత్రం జయలలిత కినుక వహించినా పీవీ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి. ఈ కారణంతో తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జయలలిత పీవీపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది. ఈ కారణంతో పీవీ నరసింహారావు ప్రభుత్వం జయలలిత ఒత్తిడి మేరకు తమిళనాడు రిజర్వేషన్ల చట్టానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రాజ్యాంగ రక్షణ కల్పించింది. అంతే కాకుండా, తమిళనాడు ద్రవిడ ఉద్యమంతో ముడిపడి ఉన్న రిజర్వేషన్ విధానం. ఇది చాలా కాలం నుంచి అమల్లో ఉంది. దీనికి వ్యతిరేకంగా ఏం జరిగినా ఆ రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉద్యమం చెలరేగవచ్చు అన్న భావనతో కేంద్రం తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చక తప్పలేదు.

# టారిఫ్ పై ట్రంప్ యూ టర్న్...

**హైదరాబాద్, అక్టోబరు 10:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సుంకాల బాంబుతో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపారు. భారతదేశం కూడా దీని ప్రభావానికి గురైంది. అయితే, స్వాగతించదగిన పరిణామంలో, ట్రంప్ సర్కార్ జనరిక్ ఔషధాలపై సుంకాలు విధించే ప్రణాళికలను పక్కన పెట్టింది. ఈ నిర్ణయం భారత ఔషధ పరిశ్రమకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే అమెరికాలో ఉపయోగించే తక్కువ ధర మందులు చాలావరకు భారతదేశం నుండి ఎగుమతి చేసుకున్నవే కావడం విశేషం. సుంకాలు విధించినట్లయితే, భారతీయ మందులు అమెరికా మార్కెట్లో మరింత ఖరీదైనవిగా మారతాయి. వాటి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది.మెడికల్ డేటా అనలిటిక్స్ కంపెనీ నివేదిక ప్రకారం, అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాలలో దాదాపు 47% భారతదేశం నుండే వస్తున్నాయి. భారతదేశం వాటా చాలా ముఖ్యమైనది. దీనిని తరచుగా "ప్రపంచ ఫార్మసీ" అని పిలుస్తారు. అమెరికా ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతీయ ఔషధాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, యాంటీబయాటిక్స్ వంటి ప్రాణాలను రక్షించే మందులు భారతీయ కంపెనీల నుండి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతాయి. ఈ మందులు స్థానికంగా ఉత్పత్తి చేసిన వాటి కంటే అమెరికాలో చాలా తక్కువ ధరకు లభిస్తాయి. దీని వలన దాని పౌరులకు ఉపశమనం లభిస్తుంది.ది వాల్ స్ట్రీట్



జర్నల్‌లోని ఒక కథనం ప్రకారం, ట్రంప్ సర్కార్ జెనరిక్ ఔషధాలపై సుంకాలు విధించడంపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తులో పూర్తయిన ఔషధాలే కాకుండా వాటి తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలు కూడా ఉన్నాయి. అయితే, దర్యాప్తు తర్వాత, వాణిజ్య శాఖ పరిధిని తగ్గించాలని సిఫార్సు చేసింది. ఎందుకంటే జెనరిక్ ఔషధాలపై సుంకాలు విధించడం వల్ల అమెరికాలో ఔషధ ధరలు పెరుగుతాయని, మార్కెట్ కొరత ఏర్పడవచ్చని చాలా మంది నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒక వర్గం విదేశీ ఔషధాలపై అధిక సుంకాలు విధించడం ద్వారా ఉత్పత్తిని %ఖూ%కు తిరిగి తీసుకురావాలని కోరుకోగా, మరొక వర్గం అలాంటి చర్య అమెరికన్ ప్రజలకు హానికరం అని అభిప్రాయపడ్డారు. సుంకాల యుద్ధంతో ప్రపంచంపై ప్రభావం! గత కొన్ని నెలలుగా డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానాలు ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. మొదట, ఆయన చైనాపై దిగుమతి సుంకాలను విధించారు. దీని ఫలితంగా చైనా అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లను నిలిపివేసింది. ఇది అమెరికన్ రైతులకు గణనీయమైన దెబ్బ తగిలింది. వ్యవసాయ మార్కెట్లో సంక్షోభాన్ని సృష్టించింది. అదేవిధంగా, భారతదేశంపై ఔషధ సుంకాలు విధించినట్లయితే, అది %ఖూ% ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ప్రభావం చూపేది. సరసమైన, నమ్మదగిన భారతీయ మందులు అందుబాటులో లేకుండా, అదే చికిత్స అమెరికన్ రోగులకు చాలా ఖరీదైనదిగా ఉండేది.భారత ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉంది. భారతీయ కంపెనీలు సరసమైన, అధిక నాణ్యత గల మందులను అమెరికాకు మాత్రమే కాకుండా యూరప్, ఆఫ్రికా, ఆసియా దేశాలకు కూడా ఎగుమతి చేస్తాయి. అమెరికా మార్కెట్ భారతదేశానికి అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానం. ఏటా బిలియన్ డాలర్ల విలువైన మందులను రవాణా చేస్తుంది. కాబట్టి ట్రంప్ సర్కార్ వాయిదా వేయాలనే నిర్ణయం భారతీయ కంపెనీలకు స్వాగతించదగిన ఉపశమనం..

# ఆఫ్గన్ కు అండగా భారత్

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:**ఆఫ్ఘనిస్తాన్ అనగానే ఉగ్రవాదం దేశం అన్న భావన కలుగుతుంది. తాలిబాన్లు చేసే అరాచకాలు అలా ఉంటాయి. పాకిస్తాన్ సహకారంతో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లు ఉగ్రవాదులుగా ఎదిగారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చి తాలిబాన్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇక తాలిబాన్ల ఆంక్షలతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అయితే తమ మిత్ర దేశం అనుకుంటున్న ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో భారత్ మైత్రి పెంచుకుంటోంది. ఇదే ఇప్పుడు మన దాయాది దేశం పాకిస్తాన్‌కు మింగుడు పడడం లేదు . భారత్%-%ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు ఎప్పుడూ ప్రత్యేకమైనవి. ఈ రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలు శతాబ్దాల నుంచి కొనసాగుతున్నాయి. అయితే, పాకిస్తాన్ ఈ మైత్రిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నా, ఇటీవలి పరిణామాలు భారత్%-%ఆఫ్ఘన్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయి.భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు పురాతన కాలానికి చెందినవి. మహాభారతంలోని గాంధారి కథ ఈ రెండు ప్రాంతాల మధ్య ఉన్న సాంస్కృతిక లింక్‌ను సూచిస్తుంది. ఆ తర్వాత కాలంలో, కాబూల్ నుంచి వచ్చిన వ్యాపారులు భారతదేశంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేవారు. రవీంద్రనాథ్ ఠాకూర్ వంటి మహాకవి ఈ కాబూలీ వ్యాపారుల జీవితాలను తన సాహిత్యంలో చిత్రించారు, ఇది రెండు సమాజాల మధ్య ఉన్న ఆప్యాయతను ప్రతిబింబిస్తుంది. ఈ చారిత్రక బంధాలు కేవలం సాహిత్యానికి పరిమితం కాకుండా, సమాజిక%-%ఆర్థిక స్థాయిలో కూడా విస్తరించాయి. ఆఫ్ఘన్ ప్రభుత్వాలు ఎప్పుడూ భారత్‌తో స్నేహపూర్వక సంబంధాలను కోరుకున్నాయి, అయితే పాకిస్తాన్ ఈ అవకాశాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విమాన హైజాక్ సంఘటనలు, సరిహద్దు ఘర్షణల సమయంలో పాకిస్తాన్ తనను ఆఫ్ఘన్ మిత్రుడిగా భావించినా, వాస్తవానికి ఆఫ్ఘన్ ఎల్లప్పుడూ భారత్ వైపు మొగ్గు చూపింది. ఇటువంటి చారిత్రక సమానతలు ఇప్పటి దౌత్య సంబంధాలకు పునాది వేస్తున్నాయి, పాకిస్తాన్‌కు ఇది సవాలుగా మారుతోంది.2021లో తాలిబాన్ ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత, అంతర్జాతీయ సమాజం ఆందోళనలు వ్యక్తం చేసింది. అయితే, భారత్ ఈ పరిస్థితిని దౌత్యపరంగా ఎదుర్కొంది. 2022లో భారత దౌత్యవేత్త జేపీ.సింగ్ ఆఫ్ఘన్ పర్యటన చేయడం పాకిస్తాన్‌కు ఊహించని దెబ్బ. పాక్ భావన ప్రకారం, తాలిబాన్ భారత్ నిర్మాణాలను ధ్వంసం చేస్తుందని ఆశించింది, కానీ తాలిబాన్ వాటిని రక్షించడానికి బాధ్యత తీసుకుంది, ఇది పాక్ అంచనాలను తలకిందులు చేసింది. ఇటీవలి సమావేశాలు ఈ మైత్రిని మరింత బలపరిచాయి. 2025లో దుబాయ్‌లో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముట్టగీ, భారత సెక్రెటరీ వివేక్ మిస్త్రీ మధ్య జరిగిన చర్చలు పాకిస్తాన్‌కు మరో ఆఘాతం. అలాగే, పహల్గాం దాడి తర్వాత ఆఫ్ఘన్ మంత్రి భారత్‌కు మద్దతు తెలపడం, ఉగ్రవాదాన్ని ఖండించడం పాక్ ఆశలను భగ్నం చేసింది. తాలిబాన్ నాయకులు భారత ప్రతినిధులతో తరచూ సమావేశమవుతున్నారు, ఇది పాకిస్తాన్ పెంచిన తాలిబాన్ తమకు వ్యతిరేకంగా మారుతున్నట్టు సూచిస్తుంది. ఈ పరిణామాలు భారత్ దౌత్య విజయాన్ని ప్రతిబింబిస్తాయి, పాక్ ఆధిపత్య ఆశలను దెబ్బతీస్తున్నాయి.ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్‌కు పలు సందర్భాల్లో సహాయం అందించిన మానవత్వాన్ని చాటుకుంది. కోవిడ్ కాలంలో భారీ మొత్తంలో మందులు సరఫరా చేయడం, రైతులకు 40 వేల లీటర్ల క్రిమిసంహారక మందు పంపడం వంటివి తాలిబాన్ మనసును మార్చాయి. ఇటీవలి భూకంప సమయంలో భారత్ ముందుగా స్పందించి, వెయ్యి టెంట్లు, 15 టన్నుల ఆహారం, 20 టన్నుల మందులు, దుప్పట్లు, జనరేటర్లు అందించింది. ఇది ఇతర దేశాలకన్నా వేగవంతమైన స్పందనగా నిలిచింది. ఈ సహాయం తాలిబాన్‌ను భారత్ వైపు మరల్చింది. ఆగస్టులో ఆఫ్ఘన్ మంత్రి భారత్ పర్యటనను పాక్ అడ్డుకున్నా, అక్టోబర్ 9 నుంచి 16 మధ్య ఆ మంత్రి రాక పాక్‌కు మరో దెబ్బ. అలాగే, భారత మహిళా ప్రతినిధి మండలి ఆఫ్ఘన్ పాఠశాలల్లో సౌకర్యాలను పరిశీలించడం, తాలిబాన్ వారికి ఘన స్వాగతం పలకడం ఇరు దేశాల మధ్య విశ్వాసాన్ని పెంచుతోంది. ఈ మానవతా ప్రయత్నాలు కేవలం సహాయానికి పరిమితం కాకుండా, దీర్ఘకాలిక సంబంధాలకు పునాది వేస్తున్నాయి.ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ దౌత్యం ఆఫ్ఘన్‌ను మిత్రదేశంగా మార్చుతోంది. ఆఫ్ఘన్ నుంచి వలస వచ్చినవారు తిరిగి తమ దేశానికి వెళ్లేలా తాలిబాన్ ఒప్పించడం, కాబూల్ గురుద్వారాను పునరుద్ధరించడం వంటివి భారతీయులపై తాలిబాన్ సహనాన్ని చూపిస్తున్నాయి. ఇది పాకిస్తాన్‌కు నిద్రపట్టకుండా చేస్తోంది. ఎందుకంటే తమ ప్రభావంలో ఉండాల్సిన తాలిబాన్ భారత్ వైపు మొగ్గు చూపుతోంది.మొత్తంగా, ఈ సంబంధాలు భారత్‌కు వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తున్నాయి, పాకిస్తాన్ ఆధిపత్య ఆశలను దెబ్బతీస్తున్నాయి. భవిష్యత్తులో ఈ మైత్రి మరింత బలపడితే, దక్షిణాసియా రాజకీయాల్లో మార్పులు తప్పవు.

# నాడు తుపాకీ పట్టి దొరలను ఎదిరించాం..!

**నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతిలో మోస పోయాం**

**పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు**

**ఉప్పల్ లో మాజీ నక్సల్స్ ఆవేదన**



నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం. కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసబడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హోం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపించారు. భూ కబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి గారు ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరుతున్నారు.తమ ప్లాట్ లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి,వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలి

**22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్నారై పాలసీకి అతి గతి లేదు**

**కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదు:హరీష్ రావు**



**హైదరాబాద్:**జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలి. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్నారై పాలసీకి అతి గతి లేదు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదని మా జీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు, బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్, కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలు అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని అయన అన్నారు.ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు.అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా? బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే, ఇప్పుడు వలసలు మల్లా మొదలయ్యాయి. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చింది.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను సైతం దారుణంగా వంచించిందని అయన అన్నారు

# ఆగమాగమైన ధాన్యం

**నల్గొండ, అక్టోబరు 10:**ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి ఆగం ఆగం అయింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికి అందకుండా అయింది. ఒకపక్క రైస్ మిల్లర్లు కుమ్మక్కైనారు. ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఇంకా ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందుల గురవుతున్నారు.పండించిన పంటను ఐకేపీ తీసుకువచ్చిఆరబెట్టడామంటే తీసుకు వస్తే అకాల వర్షం ఆగం ఆగం చేసే. ఐకెపి సెంటర్లో సరైన వసతులు లేక స్థలం సదును లేకపోవడంతో అకాల వర్షానికి పూర్తిగా దాన్యమంతా కొట్టుకపోయి రైతులు లబోదిబో అంటున్నారు. కొంతమంది రైతులు వరి కోతలు మొదలు పెట్టకపోవడంతో అకాల వర్షానికి వరిసేనంత ఒరిగి వడ్లన్నీ రాలి తీవ్రంగా నష్టపోయారు. రైతులకు కష్టాలు కన్నీళ్లు తప్ప మిగిలేది ఏమీ లేదని వాపోతున్నారు.మా బాధలు ప్రభుత్వానికి పట్టవా అన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మా ఐకేపీ సెంటర్లు త్వరగా ప్రారంభించి రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు నేపథ్యంలో పిఎసిఎస్సి, ఐకెపి సెంటర్లో పోసిన ధాన్యం కొట్టుకపోవడంతో రైతన్నల ఆవేదన ఆరమ్మ గోశంగా మారింది.కట్టంగూర్ మండల పరిధిలో ఐటిపాముల గ్రామం వరి ధాన్యం అధికంగా దిగుబడి చేస్తున్న నేటికీ ఇక్కడ వ్యవసాయ మార్కెట్ లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు మహేష్,సైదిరెడ్డి, సైదులు, సతీష్,సురేందర్ఆరోపిస్తున్నారు.నాలుగు ఎకరాల అప్పు చేసి మరి కౌలుకు చేస్తే 8 టక్కుల వరి ధాన్యం వస్తే అందులో ఒక ఎకరం ఒడ్లు మాత్రమే మిగిలినవి కొట్టుకుపోయిన వడ్లకు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని ధాన్యం తేమశాతం 17 వచ్చిన గాని ఎటువంటి కటింగ్ లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ చెంపలేసుకుని క్షమాపణన చెప్పాల్సిందే: ఈటెల



**కరీంనగర్, అక్టోబర్ 10:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర?ంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# డ్రగ్స్ కొన్నా, అమ్మినా ఇక అంతే..

**రాచకొండ సీపీ హెచ్చరిక**

**హైదరాబాద్, అక్టోబర్ 10:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. కోటి రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ గుట్టు రట్టుపై రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ అమ్ముతున్న లోకేష్ బరేత్‌ను (26) అరెస్ట్ చేశామని.. అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ఈ కేసులో రెండో నిందితుడు జగదీష్ గుజ్జర్ అని.. అతడు కూడా రాజస్థానికి చెందిన వాడని.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. లోకేష్ బరేత్ 10వ తరగతి వరకు చదివి, టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడని తెలిపారు. తరువాత హౌస్ కీపింగ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు. జగదీష్ గుజ్జర్‌తో కలిసి అక్రమంగా ఓపియం రవాణా, విక్రయ వ్యాపారం ప్రారంభించాడన్నారు. ఎవరికి ఎప్పుడు ఇవ్వాలి అనే విషయం లోకేష్ బరేత్‌కు జగదీష్ గుజ్జర్ చెప్పేవాడని సీపీ తెలిపారు. నిందితులు రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ట్రైన్‌లో 7 కిలోల ఓపియం, 2 కిలోల పాపీ స్ట్రా తెచ్చారన్నారు. అక్టోబర్ 10, 2025న కీసరా పోలీసు పరిధిలో పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ 1 కోటి ఉంటుందన్నారు. ప్రస్తుతం జగదీష్ గుజ్జర్ పరారీలో ఉన్నాడని.. త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు. 10 నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ అమ్మేవాళ్లు.. కొనేవాళ్లు కలిపి 403 మందిని అరెస్టు చేసినట్లు



వెల్లడించారు. డ్రగ్స్ కొనేవాళ్లు, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు హెచ్చరించారు.

# హిందూ దేవాలయాలని రేవంత్ ప్రభుత్వం కూల్చేస్తోంది..

**రాంచందర్ రావు**



**హైదరాబాద్, అక్టోబరు10 :** బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడారు రాంచందర్ రావు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని ఉద్ఘాటించారు రాంచందర్ రావు. భాగ్యనగరాన్ని వరల్డ్‌కే తలమానికంగా మారుస్తామని బీఆర్ఎస్ గతంలో చెప్పిందని.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు ఎందుకు పడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ మ్యాన్ హోల్స్‌లో పడి, అగ్నిప్రమాదాలు జరిగి పలువురు మరణిస్తూనే ఉన్నారని వాపోయారు. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయని ఆక్షేపించారు. ఎర్రగడ్డలో ప్రజలు, కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికకు భూమి కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పరిధిలో గుళ్లు కూలగొడుతున్నారని ఆరోపించారు. మూడురోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీటు గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కానుకగా బీజేపీ శ్రేణులు ఇవ్వాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి రాజకీయ మార్పు చూడాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాన్ని ప్రజలు తిప్పికొట్టాలని రాంచందర్ రావు సూచించారు.


# అటవీ శాఖలో దోపిడీ



**ఖమ్మం, అక్టోబరు 10:**ఖమ్మం జిల్లా అటవీ శాఖలో దోపిడీ జరిగింది. అయితే ఇదంతా ఇంటి దొంగలు పనే అని తేల్చారు ఉన్నతాధికారులు. కలప అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయం ఉందనే దానిపై జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ రేంజ్ఆఫీసర్లు దర్యాప్తు చేపట్టారు. చింతకాని మండలం నుంచి సర్కారు తుమ్మ కలప తరలించేందుకు ముందుగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుని, అనంతరం సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ భూముల్లో నరికిన సంద్ర కలపను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు బహిర్గతమైంది. అయితే ఎలాంటి ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా, వాల్టా ఫీజు వసూలు చేయకుండా, నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ద్వారా ఆన్లైన్ లో ఎన్వోసీలను జారీ చేసినట్టు ఉన్నతాధికారులు గుర్తించారు. ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తులో భాగంగా చింతకాని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారు. సంద్ర చెట్టు దుంగల అక్రమ రవాణాపై ఎంక్వైరీ చేస్తున్నామని ఖమ్మం %ణఖీా% సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు.పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించిన తర్వాత బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని %ణఖీా% తెలిపారు. చట్టవిరుద్ధ పనుల్లో పాల్గొన్న అధికారులు, వ్యక్తులపైనా క్రిమినల్ చర్యలు ఉంటాయన్నారు. గుట్కా వంటి పాన్మసాలాల తయారీలో, పాన్లో ఉపయోగించే కత్తా తయారీలో సంద్ర కలపను వినియోగిస్తారని అధికారుల ఎంక్వైరీలో తేలింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానాలో ఇలాంటి పరిశ్రమలు ఉండగా.. అక్కడ కలపకు విపరీతమైన డిమాండ్ ఉంది. దీంతో తెలంగాణ జిల్లాల్లోని విలువైన సంద్ర కలపను తరలించేందుకు ఫేక్ఎన్వోసీ రూట్ ను స్మగ్లర్లు ఎంచుకున్నట్టు అధికారులు గుర్తించారు.

# త్రిశంకు స్వర్గంలో గ్రూప్ వన్ అభ్యర్థులు

**హైదరాబాద్, అక్టోబరు 10:**గ్రూప్-1కు ఎంపికకాని అభ్యర్థులు, ఇప్పటికే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న గ్రూప్-1 ఉద్యో గులు త్రిశంకు స్వర్గంలో ఉన్న పరిస్థితి నెలకొన్నది. తమకు ఉద్యోగం వస్తుందని కొందరు భావిస్తుంటే.. తమ ఉద్యోగాలు ఉంటయా? లేక ఊడుతాయా? అని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న మరికొందరు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.గ్రూప్-1 నియామకాలను నిలిపివేయా లని కొందరు గ్రూప్-1 అభ్యర్థులు ఇటీవల వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం డిస్పోజ్ చేయడంతో హమ్మయ్య అని ప్రస్తుతానికి ఊపిరి పీల్చుకున్నా, హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది తీర్పుకు లోబడే వారి నియామకాలు ఉంటాయని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం గమనార్హం.అంటే అపాయింట్‌మెంట్‌లు తీసుకున్నా ఉద్యోగాలు ఉండొచ్చు.. లేకుంటే ఊడొచ్చునని అభ్యర్థులు చెబుతున్నారు. ఉద్యోగాలు రానివారు, ఉద్యోగాలు వచ్చినవారు.. ఇలా రెండు వర్గాలుగా చీలిపోయిన గ్రూప్-1 అభ్యర్థులు ఎవరికి వారు తమకే న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. కానీ, న్యాయస్థానాలు వెలువరించే తీర్పును బట్టే ఎవరికి ఉద్యోగాలొస్తాయి? ఎవరికి పోతాయి? అనేది స్పష్టమవుతుందని అంతా భావిస్తున్నారు.దాదాపు 14 ఏళ్ల తర్వాత గ్రూప్ నియామకాలు జరుగుతున్నాయి. అయితే తొలి నుంచి ఈ నియామకాల ప్రక్రియ వివాదాల చుట్టే తిరుగుతోంది. దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న అభ్య ర్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా 2022 ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. 2022 అక్టోబర్ 16న ప్రిలిమి నరీ పరీక్షలు నిర్వహించగా, 2023 ఆగస్టులో మెయిన్ పరీక్షలు నిర్వహిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించింది.ఈలోగా గ్రూప్1తోపాటు పలు పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి రావడంతో గ్రూప్1 పరీక్షను టీజీపీఎస్సీ రద్దు చేసింది. 2023 జూన్ 11న మరోసారి ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించారు. ఈ



పరీక్షను పార దర్శకంగా నిర్వహించలేదని, లోపాలు జరిగాయ ని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో అప్పుడు కూడా ఆ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువడింది.ఆతర్వాత రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకావడం, టీజీపీఎస్సీ ప్రక్షాళన చేయడంతో పాటు 503 పోస్టులకు గానూ మరో 60 పోస్టులను కలిపి మొత్తం 563 పోస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను వేసింది. 2024 జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష, అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది మార్చి 10న అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేయగా, మార్చి 30న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది.అదేవిధంగా ఏప్రిల్ 10న 563 ఉద్యోగాలకు ఎంపికైన గ్రూప్-1 అభ్యర్థుల తుది జాబితా ను విడుదల చేసి ధ్రువపత్రాల పరిశీలనను కూడా చేపట్టింది. అయితే మెయిన్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో గ్రూప్ మెయిన్ పరీక్షల మార్కులు, ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ ఏడాది సెప్టెంబర్ 9న తీర్పు ఇచ్చింది.అంతేకాకుండా జవాబు పత్రాలను మరోసారి మూల్యాంకనం చేయాలని లేదా తిరిగి మెయిన్స్ పరీక్షను ఎనిమిది నెలల్లోగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయి తే దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన కొం దరు అభ్యర్థులు, టీజీపీఎస్సీ.. హైకోర్టు డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లడంతో సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ సెప్టెంబర్ 24న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.ప్రభుత్వం నియామకాలు చేపడితే అవి రిట్ అప్పీళ్ల తుది తీర్పుకు లోబడి ఉంటాయని కూడా చెప్పడం గమనార్హం. దీంతో ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు డివిజన్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ఆ పిటిషన్‌ను కోర్టు మంగళవారం డిస్పోజ్ చేసింది.

**మళ్లీ సుప్రీంకు వెళ్లే ఆలోచన..!**

టీజీపీఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేయడంతో సెప్టెంబర్ 27న వారికి నియామకపత్రాలను రాష్ట్ర ప్రభు త్వం అందజేసింది. 562 మందికి సీఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. నియమాకపత్రాలు పొందిన వారి లో కొందరు డిప్యూటీ కలెక్టర్లు, ఎక్సైజ్ డీఎస్పీలు, ఇతర పోస్టులకు చెందినవారూ ఉన్నారు. చాలా మంది ఇప్పటికే తమ తమ ఉద్యోగాల్లో చేరారు కూడా.అయితే కోర్టు తుది తీర్పుకు లోబడే మీ ఉద్యోగాలుంటాయని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న అభ్యర్థుల నుంచి అధికారులు డిక్లరేషన్ తీసుకున్నట్లు తెలిసింది. ఒకవేళ వీరికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు వస్తే వీరి ఉద్యోగాలకు భద్రత ఉంటుంది. లేకుంటే వీరు సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంటుందని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికకాని అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు రాకపోతే వారు సైతం సుప్రీం కోర్టును మళ్లీ అశ్రయించేందుకు సమాయత్తం అవుతున్నట్లు ఓ అభ్యర్థి తెలిపారు. చివరికి ఈ అంశం సుప్రీంకు చేరనుందని ఆయన పేర్కొన్నారు. ఎవరికి న్యాయం జరగకున్నా ఇది ఇలాగే సాగుతోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఈనెల 15న హైకోర్టు తీర్పుతో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

## పోకల జెరూమ్ ప్రసాద్ ను పరామర్శించిన... నూనె వెంకట్ స్వామి.



**చిట్యాల: ,అక్టోబర్ 10:** చిట్యాల పట్టణానికి చెందిన రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోకల జెరూమ్ ప్రసాద్ ఇటీవల అకస్మాతుగా లంగ్స్ ఇన్ఫెక్షన్ తో తీవ్ర అశ్వస్థతకు గురై ఎల్ బి నగర్ లోని రష్ కేర్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడుశు క్రవారం జేరూమ్ ప్రసాద్ ను కుటుంబ సభ్యులను ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి పరామర్శించారు. అనంతరం రష్ కేర్ హాస్పిటల్ సంబంధిత డాక్టర్లతో మాట్లాడి నూనె వెంకట్ స్వామి పూర్తి స్థాయి వైద్యాణ్ణి పోకల జెరూమ్ ప్రసాద్ కు చికిత్స కొరకు అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో నాగిళ్ళ యాదయ్య, బర్రె సంజీవ, సుంచు సైదులు తదితరులు ఉన్నారు.

## కాజిపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య



మెదక్ **జిల్లా అక్టోబర్ 10:** మెదక్ మండలం కాజిపల్లి గ్రామ శివారు పరిధిలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన కాంద్ర ఏసు ఈనెల 8వ తారీఖు నాడు ఇంటిలో నుంచి బయలుదేరి సాయంత్రం అయ్యేసరికి ఇంటికి రాకపోవడంతో తన ఇంట్లో వారు కంగారుపడుతూ ఊరంతా వెతికారు.అయినా కనిపించకపోవడంతో తన కుటుంబీకులకు అందరికీ ఫోన్ చేయగా అందరూ మా వద్దకు రాలేదని అనడంతో మరింతగా వెతకడం ప్రారంభించారు.

చెరువులు,పొలాలు,ఊరంతా ఎంత వెతికినా దొరక్క పోవడంతో గురువారం రాత్రి నుండి అడవిలో వెతికారు. అక్కడ ఒక చెట్టుకు ఉరివేసుకొని ఉన్నాడు. ఏమైంది అని ఆరా తీయగా ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను ఇలా చేసి ఉండవచ్చని గ్రామస్తులు చెబుతున్నారు. ఏసు భార్య ఇదివరకే చనిపోయింది,అతనికి ఒక కుమారుడు కూతురు ఉన్నారు,గణేష్,(19) గాయత్రి,(18) సంవత్సరాలు ఉన్నారు,అతనికి ఉన్నటు వంటి పూరిగుడిసె కాలిపోవడంతో,ఇందిరమ్మ ఇల్లు పేరు రావడంతో ఇల్లు పని స్టార్ట్ చేశాడు.డబ్బులు లేక ఆ ఇంటి పనిని కూడా మధ్యలోనే ఆపివేశాడు.తన చావుకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించారు.

## శమ్నాపూర్ గ్రామంలో భర్త హత్య కేసులో భార్య సంగపోల్ల లక్ష్మి కి జీవిత ఖైదు 5000 రూపాయల జరిమానా

**జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా అక్టోబర్ 10:** హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శమ్నాపూర్ గ్రామానికి చెందిన సంగపోల్ల మలయ్య (వయస్సు 50 సంవత్సరాలు) మూడు సంవత్సరాలు దుబాయ్‌లో పనిచేసి,సంవత్సరం క్రితం తిరిగి వచ్చి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగి స్తున్నాడు.మలయ్య భార్య సంగపోల్ల లక్ష్మికి గ్రామానికి చెందిన జాల రాందాస్ తో అక్రమ సంబంధం ఉండడంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి.ఈ విషయం పై గ్రామ పెద్దలు పలుమార్లు పంచాయతీలు నిర్వహించి వారిని హెచ్చరించినా పరిస్థితి సద్దుమణగలేదు24.02.2020 రాత్రి సుమారు 12:00 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మళ్లీ తగవు జరిగి, మలయ్య తమ్ముడు నర్సింలు వచ్చి సర్ది చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు.తరువాత రోజు 25.02.2020 ఉదయం మలయ్య మృతదేహం ఇంట్లో కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.మలయ్య మృతి విషయంలో, నర్సింలు తన వదిన లక్ష్మి మరియు ఆమెకు అక్రమ సంబంధం ఉన్న జాల రాందాస్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయగా,హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ పి.రాజశేఖర్ రెడ్డి సమగ్ర విచారణ జరిపి,సాక్ష్యా ధారాలను సేకరించి నిందితులపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ జార్జ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.వెంకటేష్,తన వాదనలను వినిపించారు. లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్,సీడీఓలు రవీందర్ గౌడ్,యండి గౌస్ విచారణలో సహకరించారు.పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితురాలిని దోషిగా తేల్చి జీవిత ఖైదు రూ.5,000/- జరిమానా విధించారు.జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయం జరిగేలా కృషి చేసిన హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లను అలాగే కోర్టు సిబ్బందిని అభినందించారు.

## గుత్తా జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చిట్యాల: అక్టోబర్ 10:** మదర్ డైరీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి లోని ఆదరణ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, జనపాల శ్రీను, జన్నపాల సైదులు, ఆశ్రమ ట్రస్ట్ చైర్మన్ నూతనకంటి కృష్ణ, గుత్తా యువసేన నాయకుడు జనపాల రాము, బోయ స్వామి, మేడి సిద్దు తదితరులు పాల్గొన్నారు..

## చౌటుప్పల్లో కనిపించని బంద్ ప్రభావం



**చౌటుప్పల్, అక్టోబర్ 10,2025:** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ టీఆర్పి చీఫ్ తీన్మార్ మల్లన్న ఇచ్చిన తెలంగాణ బంద్ పిలుపు ప్రభావం చౌటుప్పల్లో కనిపించడం లేదు. ప్రజలు తమ నిత్య కార్యకలాపాలతో యథావిధిగా ముందుకు సాగుతున్నారు. ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ఆటోలు సహా అన్ని రకాల రవాణా సేవలు కొనసాగుతున్నాయి. వ్యాపార, విద్య సంస్థలు కూడా తెరిచే ఉన్నాయి.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు 42% పిట్ మెంట్ తో పి.ఆర్.సి.ని అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా అక్టోబర్ 10:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల దేవస్థానం పరిధిలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన, తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శు క్రవారం రోజు మెదక్ జిల్లా అధ్యక్షులు అజె మెర విట్టల్,జిల్లా ఉపాధ్యక్షులు జెల్ల సుధాకర్ ఆధ్వర్యంలో33 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (106) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.పలు ముఖ్యమైన విషయాలపై విసృత మైన చర్చ అనంతరం ఈ క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 01-07-2023,8 (పే రివిజన్ కమిషన్ రిపోర్ట్) 2 వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు 42% పిట్ మెంట్ ను ఇచ్చి తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని తీర్మానించనైనది.1 (5) 4. 2 (01-07-2023, 01-01-2024, 01-07-2024, 01-2025, 01-07-2025) పెండింగ్ ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించనైనది.ప్రభుత్వం ప్రకటించిన మేరకుబీ ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈ హెచ్ ఎస్- ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) విధి విధానాలను ను వెంటనే అమలు పరచాలి.రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సి పి ఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓ పి ఎస్)ను పునరుద్ధరణ చేయాలని తీర్మానించనైనది.ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల,కార్మికుల, పెన్సనర్స్ 64 సమస్యల పై సానుకూలంగా స్పందించి 25 డిమాండ్లను







కొంత మేరకు పరిష్కరించినందున రాష్ట్ర ప్రభుత్వానికి కృత్షతలు తెలియజేస్తూ,ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది.ఇంకను కొన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలిబీ అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు పెంచాలని తీర్మానించనైనది జిల్లాల శాఖలు,అలాగే ఫోరమ్స్ ల ఆఫీసు భవనాలకు సంబంధించి ల్యాండ్ అలాట్ మెంట్ నిర్మాణం తదితర విషయాలపై సత్వరం ప్రాసెస్ చేయవలసిందిగా ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించనైనది.సెంట్రల్ అసోసియేషన్ కు సంబంధించిన ఈ రోజు వరకు జరిగిన ఆర్టిక ఆర్థిక లావాదేవీలు,జమ,ఖర్చులు బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారంగా ఈ రోజు వరకు నిశితంగా పరిశీలించి,చదివి వినిపించినందున అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది.పై తీర్మా నాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది.ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి,ఎం.ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ, జగన్మోహన్ రావు,ఎస్.సహదేవ్,ఎం. రామకృష్ణగౌడ్,ఎస్.నరహరి రావు,ప్రొ.జి.మల్లేశం, సెక్రటరీస్,ఏ.పరమేశ్వర్ రెడ్డి శిరీష,కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ,పి.శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్,కె.కిరణ్ కుమార్,వి.సురేశ్, పబ్లిసిటీ సెక్రెటరీస్,అస్నాల శ్రీనివాస్, సంతోష్ కుమార్,ఆఫీస్ సెక్రెటరీస్,ఆర్,శ్రీనివాస్ మూర్తి, టి.వి.ప్రసాద్,కిరణ్మయి, కల్చరల్ సెక్రెటరీస్,ఆర్. కోటాజీ,రాజేష్ కుమార్, స్పోర్ట్స్ తో పాటు గేమ్స్ సెక్రెటరీస్,బట్టు గోపి,గంప శ్రీనివాస్,కార్యనిర్వాహక సభ్యులు పి.యాదగిరి, పూనమ్,నవీన్ జ్యోతి, మొహమ్మద్ మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్,టి.లక్ష్మణ్ గౌడ్, మహిళా చైర్మన్,డా.జి. దీపారెడ్డి,కన్వీనర్,జె. సుజాత, కోశాధికారి,శాంతి.మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు,ఏ. విఠల్,సి.హెచ్,నాగభూషణం 33 జిల్లాల అధ్యక్ష కార్య దర్శులు డిపార్ట్మెంట్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులతో మహిళా విభాగాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కూల్చివేతలను తక్షణమే నిలిపివేయాలి

**- బాధితుడు విజయ్**

**బంజారాహిల్స్. :అక్టోబర్:10** హైడ్రా పేరుతో సక్రమంగా ఉన్న వాటిని అక్రమాలని చూపుతూ చేస్తున్న కూల్చివేతలను తక్షణమే నిలిపివేయాలని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 భూ యజమానులుగా చెప్పుకుంటున్న విజయ్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 లోని ఐదు ఎకరాల భూమిని తాము కొనుగోలు చేసినట్లు తెలిపారు. 1956లో హసన్ అలీ ఖాన్ సాయన్న అనే వ్యక్తికి విక్రయించడం 1968లో నూకల రామారావు పార్థసారథి పేర్లపై తమ కుటుంబికులు కొనుగోలు చేశారని చెప్పారు. సుమారు 27 ఏళ్ల నుంచి తాము టాక్సు చెల్లిస్తూ విద్యుత్ బిల్లులు కూడా చెల్లిస్తున్నామని తెలిపారు. జలమండలి అధికారులు సదరు భూమిలో ఒక ఎకరం 20 గుంటలు తమదేనంటూ క్లైమ్ చేయగా ఈ అంశంపై తాము సిటీ సివిల్ కోర్టు హైకోర్టులను ఆశ్రయించినట్లు చెప్పారు. విచారణ జరిపిరా రాష్ట్ర ఉన్నత



స్టేటస్కో విధించిందని చెప్పారు. ప్రస్తుతం న్యాయస్థాన పరిధిలో ఉన్న అంశం లోకి హైడ్రా అక్రమ నిర్మాణాలు అంటూ కూల్చివేయడం ఏమిటని నిలదీశారు. హైడ్రా పేరుతో నిజమైన భూ యజమానులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఈ విషయంలో హైడ్రా కోర్టు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున కంటెంట్ ఆఫ్




కోర్టు కింద న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమాల పేరుతో సక్రమ నిర్మాణాలను కూల్చడం నిలిపివేసి న్యాయబద్ధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రోటీన్ల గురించిఅందరికీ అవగాహన అవసరంపౌల్ట్రీ ఇండియా ఐపీఈఎంఏ ఆధ్వర్యంలోవరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025

**సోమాజిగూడ అక్టోబర్ :10** ప్రతి ఒక్కరికీ ప్రోటీన్లపై అవగాహన ఉండాలని, శరీరానికి తగిన పోషణ, ఆరోగ్యం ఉండాలంటే కోడిగుడ్లు తినాలని వక్తలు పిలుపునిచ్చారు. పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025 ను నిర్వహించారు. మన దేశంలో పెరుగుతున్న ప్రోటీన్ లోపాన్ని అరికట్టాలన్నా.. అందరికీ అందుబాటులో, తక్కువ ధరలో పోషకాహారం ఇవ్వాలన్నా కోడిగుడ్ల పాత్ర కీలకమని అవగాహన కల్పించారు. ప్రకృతి అందించిన సంపూర్ణ ఆహారంగా నిపుణులు చెప్పే కోడిగుడ్లలో అత్యంత నాణ్యమైన ప్రోటీన్లు, విటమిన్లు, అవసరమైన మినరల్స్ అన్నీ ఉంటాయని, అందువల్ల అన్ని వయసుల వారికీ.. అంటే పిల్లల నుంచి పెద్దలు, వృద్ధులు, అనారోగ్యం నుంచి కోలుకునే రోగుల వరకు అందరికీ ఇవి అత్యంత ఉత్తమమైన ఆహారమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్‌కు చెందిన కె.జి. ఆనంద్, ప్రత్యేక అతిథిగా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్ శుశ్రుత కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఇండియా



అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, మన దేశం ప్రపంచంలోనే గుడ్ల ఉత్పత్తిలో రెండోస్థానంలో ఉన్నా.. 2024 సంవత్సరంలో వార్షిక తలసరి వాడకం కేవలం 103 గుడ్లేనని, ఇది ప్రపంచ సంగటులో సగం కన్నా తక్కువని చెప్పారు. వరల్డ్ ఎగ్ డే లాంటి సందర్భాల్లోనైనా దీనిపై అత్యవసరంగా అవగాహన పెంపొందించాల్సిన అవసరం దీనివల్ల తెలుస్తోందని, ప్రతి భారతీయుడూ మెరుగైన ఆరోగ్యం, పోషకాల కోసం తమ రోజువారీ ఆహారంలో గుడ్లను చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నవంబర్ 26-28 తేదీల మధ్య దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ అయిన పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో 2025 17వ ఎడిషన్‌ను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఐపీఈఎంఏ ప్రకటించింది. ఈ ఎక్స్‌పోలో 50 దేశాలకు చెందిన 500 మంది ఎగ్జిబిటర్లు, 50 వేల మందికి పైగా సందర్శకులు పాల్గొంటారు. పౌల్ట్రీ బ్రీడింగ్, ఆటోమేషన్, వెటెరినరీ సైన్స్, సుస్థిర ఫార్మింగ్ లాంటి విషయాల్లో వస్తున్న అత్యాధునిక ఆవిష్కరణల గురించి ఇందులో చర్చిస్తారు. అలాగే నవంబర్ 25న ఒక ప్రత్యేక నాలెడ్జ్ డేను హైదరాబాద్ నోవోటెల్‌లో నిర్వహిస్తారు. ఇటీవలి కాలంలో కోళ్లకు వస్తున్న వ్యాధులు, మేత విషయంలో పరిష్కారాలు, ఈ రంగంలో కెరీర్ అవకాశాలు తదితర అంశాలపై నిపుణులతో సెమినార్లు ఉంటాయి. కార్యక్రమంలో వెట్ కాలేజి డీన్ డాక్టర్ ఉదయ్, ఎపెడా ఏజీఎం ఆర్.పి. నాయుడు, ఎఫ్ఎస్ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్ రెడ్డి, పి. చక్రధరరావు పౌల్ట్రీ ఇండియా, చిట్టూరి సురేష్ శ్రీనివాస ఫార్మ్స్, ఎన్ఈసీసీసీకి చెందిన డాక్టర్ బాలస్వామి పాల్గొన్నారు.

# పేకాట పై ఉక్కుపాదం మోపుతున్న మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

**పేకాట దాడిలో 7 గురు వద్ద 7,372 రూపాయలు 7 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

**మెదక్ జిల్లా అక్టోబర్ 10:** మెదక్ జిల్లా ఎస్పీ.డి. వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు,టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో వారి సిబ్బందితో రామాయంపేటలోని బయ్యారం పెద్ద స్వామి 7 హిల్స్ స్విమ్మింగ్ ఫుల్ వద్ద పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం ఆధారంగా మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు.పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.7,372/- నగదు మరియు ఏడు 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులను స్వాధీనం తీసుకున్న వస్తువులు రామాయంపేట పోలీస్ స్టేషన్ కు అప్పగించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా



ఎస్పీ.డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట,బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయాని,ముఖ్యంగా యువత తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచు కుంటున్నారని, కష్ట పడానిదే ఏది ఊరికే రాదని అన్నారు, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి అని తెలిపారు.

## నూతన గృహప్రవేశం, వివాహం వేడుకలో హాజరైన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల,అక్టోబర్ 10 :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామం నందు శంకర్ రెడ్డి గారి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని హార్థిక శు భాకాంక్షలు తెలిపిన అదేవిధంగా శంకర్ రెడ్డి మనవడు లు మొదటి జన్మదిన సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగినది.అనంతరం గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోని వివాహం (నిఖా) వేడుకలో పాల్గొన్న నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచ్ సిద్ధి రామప్ప, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఖాజా, ఆనంద్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ: ప్రిన్సిపాల్ ఊర్మిళదేవి

**దేవరకద్ర అక్టోబర్ 10** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతు పనుల నిమిత్తం గతంలో స్థానిక శాసనసభ్యులు జి, మధుసూదన్ రెడ్డి కి విన్నవించడం జరిగింది.దానికి స్పందించిన ఎమ్మెల్యే 18లక్షల రూపాయలు మంజూరు చేశారని కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి తెలిపారు. ఇట్టి పనుల ప్రారంభం నిమిత్తం ఎమ్మెల్యే సూచన మేరకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పంచాయత్ రాజ్ ఏ ఈ రాఘవేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 16న ఉచిత కంటి వైద్య శిబిరం

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16న శోభ ఆప్టికల్ లో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఆప్తాల మీకు అధికారి బి శివారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అత్యవసరమైన వారికి క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్నగర్లోని రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉచితంగా రక్త పరీక్షలు సాధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులు ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐడి కార్డు లేదా రేషన్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని ఆయన సూచించారు పూర్తి సమాచారం కోసం 9440454284 మరియు 810633 33 24 చారవాణిలో సంప్రదించాలని ఆయన కోరారు



## కంటి జబ్బుల పై నిర్లక్ష్యం చేయొద్దు...

**వైద్యురాలు డాక్టర్ ఇషిత అగర్వాల్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10** సమాజంలోని ప్రతి ఒక్కరు కంటి చూపులో వచ్చే జబ్బులను నిర్లక్ష్యం చేయడం ద్వారా పూర్తిగా అందత్వం ఏర్పడే ప్రమాదం ఉండందున కంటి జబ్బులను త్వరితగతిన నయం చేసుకోవాలని ఎల్వి ప్రసాద్ కంటి వైద్య డాక్టర్ ఇషిత అగర్వాల్ కోరారు శు క్రవారం ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా తూడుకుర్తిలోని ఎల్.వి.ప్రసాద్ నేత్రాలయ బృందం ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మునిసిపల్ సిబ్బందికి వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవితంలో కంటిచూపు ఎంతో ప్రాధాన్యత సంతరించుకొని ఉందని సున్నితమైన కంటిని పరిరక్షించుకునేందుకు ప్రతినిత్యం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెల్లకన్ను ద్వారా కలిగే నష్టాలను వివరించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది ప్రేమ్ కుమార్ రాజు కోఆర్డినేటర్ వెంకటయ్య తోపాటు చరణ్ కరుణాకర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు




## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మల్దకల్ అక్టోబర్ :** గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు తమ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శు క్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామ అధికారుల సమక్షంలో మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామంలో గ్రామ పరిసరాలు పరిశుభ్రత మరియు అంటువ్యాధులు తగు జాగ్రత్తలు పై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువతకు అందరికీ తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు కేశవులు,హజ్రత్, స్వామి,భూపతి తమ ఆటపాట మాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.




# ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు..

**టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు**

**నారాయణపేట అక్టోబర్ 10** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్ లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ఆకస్మితంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం రోజు టౌన్ లో కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకుని వారికి అవగాహన కల్పించి ఆర్టీవో కి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్



వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో



అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

# పద్య పఠనంతో జ్ఞాపకశక్తి మెరుగు

**జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10** విద్యార్థుల పద్య పఠన తో జ్ఞాపకశక్తి మెరుగు అవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా మందిరంలో క్లాస్ మెంట్ క్లబ్ సహకారంతో తెలంగాణ తెలుగు తరగతుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్య పఠన పోటీని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పద్యాలను రాగాయుక్తంగా వినిపించడం హర్షనీయమని ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి నగదు పురస్కారాలతో పాటు జ్ఞాపకలను అందజేస్తున్న క్లాస్మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ ను మరియు క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ప్రతిభను కనబరిచి వివిధ వృత్తి విద్యా కోర్సులలో చేరిన విద్యార్థులకు




తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. దాతల సహకారంతో క్లబ్ నిరంతరం విద్యార్థులకు సేవలు అందిస్తామని తెలిపారు హాజరైన అతిథులకు విద్యార్థులకు క్లబ్ ప్రధాన కార్యదర్శి కూన జయా రవికుమార్ భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో



మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి డిఎస్ఓ రాజశేఖర్ రావు తెలుగు తరగతుల ఫోరం ప్రోగ్రాం అధ్యక్షులు జానయ్య ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అధ్యక్షులు రామోజీ క్లబ్ ప్రతినిధులు కందూరు బాలరాజు జిహెచ్ఎం రమేష్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**నారాయణపేట అక్టోబర్ 10** జిల్లాలో ప్రభుత్వ భూముల సమగ్ర వివరాలను సేకరించి భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి వాటిని నిషేధిత జాబితాలోకి చేర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలసి అన్ని మండలాల తహసిల్దార్ల తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా అసైన్డ్ భూములు,ఎండోమెంట్స్, వక్ఫ్ బోర్డులు లేదా ఇతర మత సంస్థలకు కేటాయించిన భూములు, సీలింగ్, భూదాన్ భూముల వివరాలను సేకరించి వాటిని భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి నిషేధిత జాబితాలోకి చేర్చాలని తెలిపారు. మండలాల వారీగా ఆయా భూముల వివరాలను తహశీల్దార్ల ను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

**వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ తప్పనిసరి**




జిల్లాలో ఈ ఖరీఫ్ వానాకాలం సీజన్ లో వరి ధాన్యం దిగుబడి పెరిగిందని, ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల పై తహసీల్దార్ల పర్యవేక్షణ ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండల స్థాయిలో ఏవో, ఏఈఓ, హార్వెస్టర్ లతో తహసిల్దార్లు సమావేశం నిర్వహించి వరి కొనుగోళ్ల ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగించేలా చూడాలన్నారు. వరి ధ్యానంతో పాటు ఈ సారి పత్తి కొనుగోళ్ల విషయంలో ను ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీలులేదని, కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, పౌరసరఫరాల శాఖ అధికారులు సైదులు, బాల్ రాజ్, అన్ని మండలాల తహా సిల్దారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పై ప్రభుత్వ విధానం దురదృష్టకరం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కెంచె శ్రీనివాస్**

**నారాయణపేట అక్టోబర్ 10** బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరంగా ఉందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాజీ రాష్ట్ర ఓబీసీ నాయకులు కెంచె శ్రీనివాసు లు ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఒకవేళ ఉంటే రాజ్యాంగ బద్ధంగా కోర్టుకు సరైన ప్రక్రియను అనుసరిస్తూ వాదనలు వినిపిస్తు%శీ%డే నని కానీ చిత్త శుద్ధి లేదని అన్నారు. పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తూ ఎన్నికలు జరిపిస్తాము, బీసీలకు న్యాయం చేస్తాము ప్లాన్ బి పాటిస్తాము అనీ ముందే



ప్రకటించాల్సిందని అన్నారు. గ్రామస్థాయిలో బీసీ నాయకులు పెద్ద మొత్తంలో ఎన్నికల ముందుండి బీసీ నాయకుల నోటి దగ్గరకు వచ్చినటువంటి బువ్వని దూరం చేసినట్టు వీరి ప్రవర్తన ఉందన్నారు. గ్రామస్థాయిలో ఎన్నికలు జరగక గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి లేక ప్రజలు అనునిత్యం రకరకాల ఇబ్బందులు నీటికీ, కరెంటుకి, పారిశుద్ధ ఇబ్బందులను ఎన్నిటినో ఎదుర్కొనుచున్నారనీ అన్నారు. ప్రభుత్వానికి ఇటువంటి విషయాలను పట్టించుకోకుండా బీసీలకు న్యాయం చేయకుండా మేము ఇవ్వాలని అనుకున్నాము కోర్టు ఇవ్వలేదు అని కోర్టుపై ఇతర పార్టీపై సాకులు చూయించి ఎన్నికలను వాయిదా వేయించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇటు ప్రజలు బీసీ నాయకులు ఎవరు కూడా హర్షించే స్థితిలో లేరన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వం యొక్క తప్పిదమే బీసీలను రాజకీయ పావులు గా మాత్రమే వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని విమర్శించారు. ఒకవేళ చిత్తశుద్ధి ఉంటే కోర్టు చెప్పేంతవరకు స్థానిక ఎన్నికలకు వెళ్లకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.అక్టోబర్ నెల వరకు ఎన్నికలు నిర్వహించా లని కోర్టు చెప్పినందుకు నిర్వహించడానికి సిద్ధంగా లేకపోతే ఇటువంటి ప్రక్రియను చేపట్టి అందరినీ మోసం చేసినట్టు తెలుస్తుందన్నారు. ఇటువంటి విధానాలు మానుకొని వెంబడే బీసీలకు న్యాయం జరిగేటట్టు వారికి రావలసిన వాటా ప్రకారం సుప్రీంకోర్టుకు వెళ్లైనా బీసీలకు న్యాయం జరిగేటట్టు ప్రభుత్వము చర్యలు తీసుకొని వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలి





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10** విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె గీతాంజలి సూచించారు శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఆమె ప్రారంభించారు. ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా విద్యార్థుల మానసిక ఆరోగ్య పై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాను సందర్భానుసారం వినియోగించుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి కృష్ణయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ సోషల్ మీడియాను సమతుల్యంగా వినియోగించడం ద్వారా స్థిరత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ విభాగ ఉపాధ్యాయులు డాక్టర్ ఆర్ కృష్ణ సిహెచ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ సంతకాల సేకరణ

**చిన్న చింతకుంట అక్టోబర్ 10 :** చిన్న చింతకుంట మండల కేంద్ర పరిధిలో నీ ఉంద్యాల గ్రామంలో శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం సామాజిక న్యాయం కోసం ఓట్ చోరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా గ్రామ కాంగ్రెస్ కమిటీ తరఫున గ్రామంలోని ప్రజలతో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు వెంకటేష్ సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు.



# ఆసక్తికరం... బీహారీయం

**పాట్నా :** ఈ సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నంగా ఉండబోతున్నాయి. కొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) తిరిగి ఎన్డీఏ శిబిరంలోకి చేరడం, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జాన్ సురాజ్ ఎన్నికల అరంగేట్రం చేయడం, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లీస్ ప్రభావం మొత్తం ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశంతో మరో అనిశ్చితి కనిపిస్తుంది. ఇక, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది..! బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండి కూటమి కసరత్తును వేగవంతం చేశాయి. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఆర్జేడీ 55 సీట్లను ఆఫర్ చేసింది.బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. సీట్ల పొత్తుపై ఎన్డీఏ, ఇండి కూటమి నేతలు చర్చలు ప్రారంభించారు. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనతో జేడీయూ, బీజేపీ ఉన్నట్టు తెలుస్తోంది. 205 సీట్లలో రెండు పార్టీలు పోటీ చేయాలని నిర్ణయించాయి. మిత్రపక్షాలకు 38 సీట్లు ఇచ్చేందుకు సిద్దమయ్యాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఒఎఖ తమకు 40 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే బీజేపీ నేతలు మాత్రం 25 సీట్లు ఆఫర్ చేశారు. అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్‌కు నచ్చచెప్పడానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేస్తే తాము అన్ని సీట్లలో గెలిచామని, దీని ఆధారంగా తమకు సీట్లు కేటాయించాలని చిరాగ పాశ్వాన్ పట్టుబడుతున్నారు.మాకు ఎలాంటి అసంతృప్తి లేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేస్తామని పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. సీట్ల పొత్తుపై సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. చర్చల్లో చిరాగ్ పాశ్వాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 100 శాతం స్ట్రయిక్ రేటు ఉందని, యువ నాయకత్వం ఉంది. మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఒఎఖ ఎంపీ శాంభవి చౌదరి అన్నారు. ఎన్డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీలు ఉన్నాయి. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు




బీజేపీ రెడీగా ఉంది. ఇండి కూటమిలో కూడా సీట్ల పొత్తుపై చర్చలు కొనసాగుతున్నాయి. 150 సీట్లు కావాలని ఆర్జేడీ నేతలు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్‌కు 55 సీట్లు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. మిగతా సీట్లను మిత్రపక్షాలకు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశం తరువాత పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ తాను కొత్తగా స్థాపించిన జాన్ సురాజ్ రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 9న ప్రకటిస్తామని కిషోర్ సోమవారం తెలిపారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అయితే, తాను పోటీ చేసే నియోజకవర్గం పేరును ఆయన వెల్లడించలేదు. ఎన్డీయే లేదా ఇండియా బ్లాక్‌కు ఓటు వేయని 28 శాతం ఓటర్ల జన్ సురాజ్ పార్టీకి వస్తాయని కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.2020 నాటి విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే బీహార్ ఎన్నికలకు సీమాంచల్ నుండి తన పార్టీ ప్రచారాన్ని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. కిషన్‌గంజ్, కతిహార్, అరారియా, పూర్ణియా అనే నాలుగు జిల్లాలను కలిగి ఉన్న సీమాంచల్ ప్రాంతంలో అడుగుపెడుతోంది. 2020 బీహార్ ఎన్నికల్లో, ఎంఐఎం నాలుగు సీమాంచల్ జిల్లాల్లోని 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వాటిలో ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2022లో, మజ్లీస్ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఖీఏఆకి ఫిరాయించారు.నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బీహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులగణన, నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగబోతున్నాయి.243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో 121 స్థానాలకు నవంబర్ 6న ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 122 నియోజకవర్గాలకు నవంబర్ 11న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార ఎన్డీఏకు 138 మంది సభ్యులు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 103 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పదే పదే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు..
## 51 మంది అభ్యర్థులతో ప్రశాంత్ కిషోర్ పార్టీ తొలి జాబితా

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. పాఠ్యపుస్తకాలు రాసిన గణిత శాస్త్రజ్ఞుడు, రిటైర్డ్ పోలీసు అధికారి, వైద్యుడు, మాజీ అధికారులు ఈ జాబితాలో ఉన్నారు. అవినీతిపై గళమెత్తిన ప్రశాంత్ కిషోర్, క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించారు. తొలి జాబితా అభ్యర్థుల్లో 17 శాతం బీసీలు, 16 శాతం ముస్లిం అభ్యర్థులున్నారు. కాగా, ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు కేసీ సిన్హా, కుమ్రార్ స్థానం నుంచి జన్ సురాజ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. గతంలో పాట్నా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన ఆయన రాసిన పాఠ్యపుస్తకాలు బీహార్‌తోపాటు పలు రాష్ట్రాల్లో పాపులర్ అయ్యాయి. పాట్నా హైకోర్టులో సీనియర్ న్యాయవాది వైబీ గిరి, బీహార్ అదనపు అడ్వకేట్ జనరల్‌గాను, పాట్నా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా కూడా పనిచేశారు. మాంఝీ స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలకు కృషి చేసిన డాక్టర్ అమిత్ కుమార్ దాస్, ముజఫర్‌పూర్ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. మరోవైపు రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ పేరు తొలి జాబితాలో లేదు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్జేడీ బలమైన స్థానం, తేజస్వీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాఘోపూర్ నుంచి ఆయన పోటీ చేయవచ్చని తెలుస్తున్నది.




# భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు

**ముంబై :** 'భారత్‌ది డెడ్ ఎకానమీ..' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యూకే ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. యూకే ప్రధాని భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం' అంటూ యూకే ప్రధాని తెలిపారు.

**భారత్, బ్రిటన్ కొత్త ఒప్పందం**

బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో సందర్శిస్తున్నారు. అమెరికా సుంకాల కారణంగా ఆర్థిక వ్యవస్థ గురించి ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో ఈ పర్యటన చాలా ముఖ్యమైనది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందానికి దారితీస్తుందని భావిస్తున్నారు.ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాపార నాయకులను ఉద్దేశించి స్టార్మర్ మాట్లాడుతూ, భారతదేశం, యుకె మధ్య వాణిజ్య భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య 25.5 బిలియన్ పౌండ్ల విలువైన వాణిజ్యాన్ని ఉత్పత్తి చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.



ఇప్పటివరకు బ్రిటన్‌కు ఇదే అతిపెద్ద వాణిజ్య మిషన్ అని ఆయన పేర్కొన్నారు.

**భారతదేశం -బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం**

జులైలో భారతదేశంతో ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం కుదిరిందని, వస్త్రాలు, విస్కీ, కార్లపై సుంకాలను గణనీయంగా తగ్గించిందని బ్రిటిష్ ప్రధానమంత్రి గుర్తించారు. కీర్ స్టార్మర్ పర్యటన కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. భారతదేశం- ఐఐ మధ్య ఈ ఒప్పందం పూర్తి వాణిజ్య విలువ అంతటా సున్నా సుంకాలను అమలు చేస్తుంది, భారతీయ వ్యాపారాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది, వారు తమ ఉత్పత్తులను బ్రిటిష్ మార్కెట్‌లో మరింత సులభంగా ,లాభదాయకంగా విక్రయించడానికి వీలు కల్పిస్తుంది. రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం వస్త్ర, పాదరక్షలు, క్రీడా వస్తువులు, ఇంజనీరింగ్ రంగాల్లో ఉపాధిని పెంచుతుందని భావిస్తున్నారు. దీని వలన వేల మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ చర్య రెండు దేశాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుంది.ప్రధాన మంత్రి మోదీ కీర్ స్టార్మర్‌కు హృదయపూర్వక స్వాగతం పలికారు. బలమైన, మరింత సంపన్నమైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి రెండు దేశాల నిబద్ధతకు ఈ పర్యటన నిదర్శనమని ప్రధాని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రధాని ముంబైలోని అంధేరిలోని యష్ రాజ్ ఫిల్మ్స్ స్టూడియోను కూడా సందర్శించారు. ఆ తర్వాత ఆయన ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ నిర్వహించిన దక్షిణ ముంబైలోని కూపరేజ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన ఫుట్‌బాల్ ప్రదర్శనకు హాజరయ్యారు.

## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై సుప్రీం కోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈసీ ప్రయత్నాలకు సహకరించకుండా.. తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై దాఖలైన పలు పిటిషన్లపై గురువారం వాదనలు కొనసాగాయి. అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలని సుప్రీం పేర్కొంది. వీటిని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం.. ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని బిహార్ లీగల్ సర్వీసెస్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించింది. బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలువురు పిటిషనర్లు వాదనలు వినిపించారు. దాదాపు 10శాతం ఓటర్లు తమ హక్కును కోల్పోయారని సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు చేరగా.. వారి నుంచి నిర్దేశిత ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా తీసుకోలేదని ఆరోపించారు. వీటికితోడు లక్షలాది మహిళా ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని, లక్షల కుటుంబాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉండటం కూడా పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. ఎన్నికల సంఘాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్‌ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, బిహార్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారని, ఇప్పటికైనా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. అధికారులకు వాళ్లు ఏం చేస్తున్నారో అనే విషయం తెలుసునని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

## కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్

**చెన్నై :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు సిరఫ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లో మూత్రపిండాల వైఫల్యం కారణంగా 20 మంది మరణించిన కేసులో ప్రధాన చర్యలు తీసుకున్నారు. మధ్య ప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం విషపూరిత దగ్గు సిరప్ "కోల్డ్‌రిఫ్" తయారు చేసిన శ్రీసాన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందన్‌ను అరెస్టు చేసింది. బుధవారం రాత్రి అతన్ని పట్టుకున్నారు. అయితే అతనిపై పోలీసులు 20,000 రూపాయల రివార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే.. నిజాని రంగనాథన్ గోవిందన్ చెన్నైలోని తన ఇంటికి, తమిళనాడులోని కాంచీపురంలోని తన ఫ్యాక్టరీకి తాళం వేసి తన భార్యతో కలిసి పరారీలో ఉన్నాడు. నివేదికల ప్రకారం కోల్డ్‌రిఫ్ అనే విషపూరిత దగ్గు సిరప్ తాగి 20 మంది పిల్లలు మరణించిన తరువాత చింద్వారాలోని పరాసియా పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 5న ఫార్మాస్యూటికల్ కంపెనీ శ్రీసాన్ ఫార్మా డైరెక్టర్లు, పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని, ఇతర బాధ్యతాయుతమైన వ్యక్తులపై ఃఔా సెక్షన్లు 105, 276లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 27జీ కింద కేసు నమోదు చేయబడింది. పోలీసులు శిశువైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోనిని అరెస్టు చేశారు. అయితే ఇంకా మిగిలిన మందిని అరెస్టు చేయాల్సి ఉంది. ఔషధ కంపెనీ యజమానులను అరెస్టు చేయడానికి చింద్వారా ఎస్పీ అజయ్ పాండే 12 మంది సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం సిట్ బృందం రంగనాథన్‌ను చెన్నై నుంచి భోపాల్‌కు తీసుకువెళ్తోంది. అక్కడ దగ్గు సిరప్ తయారీ, ముడి పదార్థాల సరఫరా, పంపిణీ నెట్‌వర్క్ , లైసెన్సింగ్‌కు సంబంధించిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించనున్నారు. సిరప్‌లో ప్రాణాంతక రసాయనం ఎలా కలిసింది. కంపెనీ నాణ్యత తనిఖీ విధానాలు ఎందుకు అంత తప్పుగా ఉన్నాయో తెలుసుకోవడానికి దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయి.

**పిల్లల మరణంతో కలకలం**

మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ తాగి ఇరవై మంది పిల్లలు మరణించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని, భయాందోళనలను రేకెత్తించింది. ఆరోగ్య శాఖ వెంటనే ఆ మందు అమ్మకాలను నిషేధించింది, కంపెనీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. ఈ సంఘటన రాష్ట్రంలో ఔషధాల భద్రతా ప్రమాణాల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.రంగనాథన్ అరెస్టు నుంచి తప్పించుకుంటూ అనేక వారాలుగా పరారీలో ఉన్నాడు. పోలీసులు అతనిపై బహుమతి ప్రకటించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలలో తమ శోధనను ముమ్మరం చేశారు. ఈ విషయంలో ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎలక్ట్రానిక్ నిఘా , స్థానిక వనరులను ఉపయోగించి నిందితుడిని గుర్తించి చెన్నైలోని ఒక అపార్ట్‌మెంట్‌లో అరెస్టు చేసింది.

## భారత్‌కు తాలిబాన్ మంత్రి



**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ గురువారం భారత్ చేరుకున్నారు. ఆమిర్ ఖాన్ అధికారికంగా భారత్‌లో జరుపుతున్న తొలి పర్యటన ఇది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు వారం రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్న ముత్తఖీని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఘనంగా స్వాగతించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల దౌత్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరగనున్నాయని తెలిపింది. ఈ పర్యటనలో ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను కలుసుకోనున్నారు. ఈ పర్యటన ఇంతకుముందే జరగాల్సి ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) విధించిన ప్రయాణ నిషేధం నుంచి ఆమిర్ ఖాన్ ముత్తఖీకి మినహాయింపు లభించకపోవడంతో వాయిదా పడింది. ఇటీవలే యూఎన్ఎస్‌సీ కమిటీ ముత్తఖీ ప్రయాణానికి ప్రత్యేక మినహాయింపు మంజూరు చేసింది. దీంతో అతని పర్యటనకు మార్గం సుగమమైందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మీడియాకు తెలిపారు. ఇరు దేశాల భేటీలలో భారత్ అందిస్తున్న మానవతా సాయం, ఆఫ్ఘనిస్థాన్‌లో చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆమధ్య ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించినప్పుడు భారత్ వెంటనే స్పందించి సహాయ సామగ్రిని పంపించిందని జైస్వాల్ తెలిపారు. ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు పెరుగుతున్న నేపథ్యంలో ముత్తఖీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. గత జనవరిలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీతో సమావేశమయ్యారు.

## దాదాపుగా దీపక్ రెడ్డి పేరు ఖరారు ?

**హైదరాబాద్ :** తెలంగాణలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అన్ని పార్టీలు గట్టిగా ఫోకస్ పెట్టాయి. అందుకు తగ్గట్టుగానే పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ముందే అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఈ ఎన్నికల వ్యూహం కోసం ప్రత్యేకంగా వార్ రూంనుర్పాటు చేసింది. దీని కేంద్రంగానే ప్రచారాన్ని మరింత పరుగులు పెట్టించనున్నారు.కాంగ్రెస్ కూడా బుధవారం రాత్రి తన అభ్యర్థిని ఫైనల్ చేసింది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌ను బరిలోకి దింపుతున్నట్టు వెల్లడించింది. లోకల్‌గా పట్టున్న ఆయనైతే సీటు గెలవడం సులభం అవుతుందని ఎంత మంది పోటీలో ఉన్నా నవీన్ యాదవ్‌వైపు ముఖ్యమంత్రి, మిగతా పార్టీ నాయకులు నిలబడ్డారు. బీసీ నినాదంతో వెళ్తున్న కాంగ్రెస్ దీన్ని అస్త్రంగా మలుచుకోనుంది. ఇప్పుడు బీజేపీలో అభ్యర్థి ఎవరనే ఆసక్తి నెలకొంది. రేపటికల్లా అభ్యర్థిని ఫైనల్ చేయనున్నట్టు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ తెలంగాణ పార్టీ పగ్గాలు అందుకున్న రాంచంద్రర్‌రావు ఎదుర్కంటున్న తొలి ఎన్నిక ఇదే కావడంతో, ఆయన వ్యూహాలు ఎలా ఉంటాయి, అభ్యర్థి ఎంపికలో ఏం చేస్తారనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థి ఎంపికకు ప్రత్యేక కమిటీ వేశారు. ధర్మారావు, పోతుగంటి రాములు, అంజనేయులు చాలా మంది పేర్లు పరిశీలించారు. వీళ్లు వివిధ మార్గాల్లో పార్టీ వర్గాలతో మాట్లాడారు. పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.దీనిపై సమగ్ర నివేదిక రాష్ట్ర అధ్యక్షుడికి ఇచ్చారు. వీరు పంపించిన పేర్లను పరిశీలించిన తర్వాత వారిలో షార్ట్ లిస్ట్ చేసి ముగ్గురు పేర్లను అధిష్ఠానానికి పంపిస్తారు. దీన్ని ఇవాళ రాష్ట్ర బీజేపీ కీలక నేతలు పరిశీలించి ఈ లిస్ట్‌ను ఢిల్లీ పంపిస్తారు. శుక్రవారం వాటిని పరిశీలించనున్న అధిష్ఠానం ఒకరి పేరును ఫైనల్ చేస్తుంది. కమిటీ పేర్కొన్న లిస్టులో చాలా పేర్లు ఉన్నప్పటికీ టాప్‌లో మాత్రం లంకల దీపక్ రెడ్డి, వీరపనేని పద్మ, కీర్తిరెడ్డి ఉన్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. వీరిలో దీపక్ రెడ్డి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అందుకే ఆయనకే ఈసారి కూడా మరో ఛాన్స్ ఇస్తారని ఆయన వర్గం గట్టిగానే ప్రచాంర చేస్తోంది. రాష్ట్ర, ఢిల్లీ స్థాయిలో కూడా కీలక నేతలతో ఉన్న సంబంధాలు ఆయనకు అక్కరకు వస్తాయని అంటున్నారు. మహిళకు ఇవ్వాలనుకుంటే మాత్రం కీర్తిరెడ్డికి లక్కీ ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల :** స్థానిక సంస్థల ఎన్నికలకు గురువారం నుండి జగిత్యాల జిల్లాలో నామినేషన్ జిల్లా ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి విడతగా 10 జెడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును కోరుట్ల, మెట్పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మాట్లాడుతూ జిల్లాలో 10 జడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు.చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ లు ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ఉన్నారు..

## వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

**సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**జగిత్యాల :** వృద్ధుల సంరక్షణ, సంక్షేమము, హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేఖరు లతో ఆయన మాట్లాడారు. నిరా ధరణ కు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ, పునరావసం, భద్రతకు, స మాజ హితానికి వారి నైపుణ్యాల ను ఉపయోగించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేస్తేనే వృద్ధులకు న్యాయం జరుగుతుందన్నారు. కేరళ రాష్టం లో అక్కడి ముఖ్యమంత్రి పినరయి విజయన్ వృద్ధుల కమిషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకోవడం పట్ల తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, మానాల కిషన్, దిండిగాల విఠల్, కే. గంగాధర్, దుబ్బేశం, చంద్రమౌళి,కరుణ పాల్గొన్నారు.

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

ప్రతీ ఏడాది అక్టోబర్ 10న 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం' జరుపు కుంటున్నాం. నేటి ఔతాహిక యువ తరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సత మవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణం లోనే చూస్తున్న. ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలి పేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానిసిక రోగులుగా మారి పోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చి వాళ్ళేననేది నిపుణుల అంచనా అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్ గా వుండేవాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ?! ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి పేరుపిచ్చి, సినిమాల పిచ్చి.. గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతి వాగుడు, మితిమీరిన కోపం... వైద్య పరి భాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇన్సోమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించు కోలేకపోవడమే రుగ్మతను తెచ్చి పెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంత వరకు ఎవరూ మనని తప్పుపట్టారు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభ మవుతుంది. మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. 1). సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం.... కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. 2).అమ్నోసియా... ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే.



వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చి పోతుంటారు. 3).ఆస్పర్జెర్స్ సిండ్రోమ్.... వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరి తోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. 4).మహా ఒత్తిడి... ఈ ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోష కరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపు కునేందుకు ఆసక్తి చూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మ హత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. 5).ఓసీడీ... ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్... అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఉంటుంది. వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. పండుటాకులకూ పసిబిడ్డలకూ పెద్దగా తేడా ఉండదు. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయుం పెరగడంతో వృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతోపాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యా పెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వంద మందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించ వచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. నాడీ సంబంధిత ప్రసరణ వ్యవస్థ (న్యూరో ట్రాన్స్ మిట్టర్స్)...మానసిక రుగ్మతలు మెదడులోని న్యూరో ట్రాన్స్ మిట్టర్స్ అని పిలువ బడే ప్రత్యేక రసాయనాలలో కలిగే అసాధారణమైన సమతుల్యానికి సంబంధం కలిగి ఉంటాయి. మెదడులో ఉండే నాడీ కణాలు ఒకదానితో మరొకటి సంబంధాన్ని నెరపుతూ ఉండడానికి సహకరించు కుంటాయి. ఒకవేళ ఈ రసాయనాలలో సమతౌల్యం లోపించినా లేక అవి సరిగా పనిచేస్తూ ఉండకపోయినా, మెదడులో సంకేతాలు ఒకచోట నుండి మరొకచోటకు సరిగా పంపబడుతూ ఉండవు, మానసిక అనారోగ్య లక్షణాలకు దారి తీస్తాయి. జన్యు శాస్త్రం... కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల మరియు ఇతర అంశాల వల్ల – అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి. అంటు రోగాలు...మెదడు దెబ్బ తినడానికి మరియు మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగి వుంటాయి.


# అపర ధన్వంతరి దీవి గోపాలాచార్యులు

వేదముల వలెనే ఆయుర్వేదం బ్రహ్మచే స్వయంగా తెలుసుకొనబడి, బ్రహ్మ నుండి దక్షప్రజాపతి, ఆయన నుండి అశ్వినీ దేవతలు, వారి నుండి ఇంద్రుడు ఆయుర్వేదమును నేర్చుకున్నారన్నది పురాణ వాక్యం. అనేక వ్యాధులను నయం చేయాలన్న సదుద్దేశంతో భరద్వాజ, ఆత్రేయ, కశ్యప, కాశ్యప, నిమి మొదలగు ఋషులు ఇంద్రుని వేడుకోగా, కాయ, బాల, గ్రహ, ఊర్ధ్వాంగ (శాలక్య), శల్య, దంష్ట్ర, జరా, వృష అను 8 విభాగాలతో కూడిన ఆయుర్వేదమును ఆ ఋషులకు ఇంద్రుడు ఉపదేశించగా , ఆ ఋషులు భూలోకమున శిష్యులకు ఉపదేశించారని, అగ్నివేశుడు మొదటిగా అగ్నివేశ తంత్రము అనే గ్రంథమును రచించగా, ఆయుర్వేద అవతరణ జరిగినట్లు కథనాలు. "ఆయువిం దతివేత్తివా ఆయుర్వేదః" అన్నది నానుడి. అంటే ఆయువును గూర్చిన విజ్ఞానం. ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం కారణంగా, ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ వైద్య ప్రక్రియలు ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేస్తాయని చెబుతారు. భారత దేశంలో సహస్రాబ్దుల నుండి ఆచరణలో ఉన్న ఆయుర్వేదంను నిషేధించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించి అది అశాస్త్రీయం అని నిరూపించటానికి కి ఒక సంఘం ఏర్పరచి, దానితో అశ్వగంధ బలాతిబల మొదలైన మహా మూలికలను నిష్ప్రయోజనం అని నిరూపింప జేసి ఆయుర్వేదాన్ని భూస్థాపితం చేసే తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రమాదం పసిగట్టి భారత వైద్య ప్రతినిధిగా ఎదిరించి నిలిచి "ఆయుర్వేద కాంగ్రెస్ " స్థాపించి ఆసేతు హిమనగం, బర్మా, కాబూల్ లలో పర్యటించి, మహా పండితులను ఏకం చేసి ఉద్యమానికి బాసటగా మద్రాస్ లో ఆయుర్వేద కళాశాల స్థాపించి, అనేక ఆయుర్వేద గ్రంథాలకు సులభ వ్యాఖ్యలు రాసి ప్రచురించి ఆయుర్వేదం మహోన్నత వైద్య విధానం అని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తీ పండిత దీవి గోపాలాచార్యులు. ఆయన ఆనాడు అంతగా కృషి చేయక పోతే, నేడు ఆయుర్వేదం మచ్చుకైనా కనిపించేది కాదు. దీవి గోపాలాచార్యులు (అక్టోబరు 10, 1872 – సెప్టెంబరు 29, 1920) వైద్య శాస్త్రవేత్త, హిందూ సంప్రదాయ వైద్య పరిశోధకులు, ఆయుర్వేద పండితులు, అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి పూర్వాధ్యక్షులు. ఆయుర్వేద వైద్య చికిత్సకు దేశస్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన అపర ధన్వంతరిగా పేరు సంపాదించారు. ఆధునిక కాలంలో ఆయుర్వేద వైద్య చికిత్సకు పునరుజ్జీవం కల్పించారు. దక్షిణా



పథంలో ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు.ఆయన స్వగ్రామం. కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం (దివిసీమ) లోని భావదేవరపల్లి గ్రామం . అయితే బందరులో 1872, అక్టోబరు 10 న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసానం తరం 1886 లో తిరుపతి వెళ్ళి మహంతు పాఠశాలలో కొంతకాలం చదివారు. సంస్కృత భాషాధ్యయనం పూర్తి చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశారు. సామాజిక సేవకు ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్య విధానమే ఉత్తమమని నిర్ధారణకు వచ్చారు.కర్ణాటక రాష్టం చేరి, మైసూరులోని సంస్కృత కళాశాలలో చేరి, ఆయుర్వేద వైద్య విద్యార్థిగా విద్యాభ్యాసం చేశారు. ప్రాచీన హిందూ వైద్య శాస్త్రాలలో ప్రధాన విభాగంగా రూపొందింన ఆయుర్వేద వైద్య చికిత్సా శాస్త్రమును ఔపోసన పట్టారు. 1893 లో వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని రెండేళ్ళపాటు విస్తృతంగా దేశ పర్యటనలు చేశారు. నగరాలలోని, కుగ్రామాల లోని భిషగ్వర్యులను శుశ్రూషతో సేవించి, వైద్య పరిశోధనలు చేశారు.ఆయా ప్రాంతములలోని ప్రకృతి వనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894–95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది. బెంగళూరు లోని థియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, ప్రత్యక్ష శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898–99 లో బెంగళూరు నగరాన్ని కూడా గొప్ప భయంకర ప్లేగు వ్యాధి చుట్టు ముట్టింది. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మైసూరు మహారాజు ఈయనను రాష్ట్ర ఆస్థాన చికిత్సకులుగా నియమించారు. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయ నాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు ఒన కూర్చారు. తర్వాత చెన్నపట్టణం చేరి, శ్రీకన్యకా పరమేశ్వరి ఆయుర్వేద కాలేజి అండ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్ గా, వైద్యులుగా పనిచేశారు. ఇంగ్లీషు రాకున్నా ఎనిమిది భారతీయ భాషలు మీద సాధికారత సంపాదించు కున్నారు. వైద్యులుగా పనిచేస్తున్న సమయం లోనే మద్రాసులోనే ఆయుర్వేదా శ్రమమును నెలకొల్పి, మరణించే వరకు అక్కడే ఉన్నారు. మద్రాసు ఆయుర్వేద కాలేజీకి కొంతకాలం ప్రిన్సి పాల్ గా వ్యవహరించారు. ఆయుర్వేదాంగ శల్యతంత్రము అనే గ్రంథం రచించారు. దేశీయ ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం తీసుకు రావాలనే మహదాశయంతో "ఆయుర్వేదా శ్రమ గ్రంథమాల"ను ఏర్పాటు చేసి వివిధ భారతీయ భాషలలోని ప్రాచీన గ్రంథాలను సేకరించి, ఎంతో అరుదైన వాటిని అనువదింప జేశారు. ఈ గ్రంథమాల నుంచి దాదాపు 22 అతి ముఖ్యమైన వైద్య శాస్త్ర గ్రంథాలు వెలువడినాయి. వాటిలో మాధవ నిదానం, అర్క ప్రణాళిక, ఆయుర్వేద వైద్య పరిభాష, రస ప్రదీపిక, భేషకల్పం మొదలైన శీర్షికలతో ప్రాచీన హిందు వైద్య గ్రంథాలకు తెలుగులో చక్కని వ్యాఖ్యానాలు జోడించి, వివరించారు. ఆయన వైద్య సేవలు గుర్తింపుగా, నాసిక్ (ప్లేగు వ్యాధితో అట్టుడికి పోయిన పట్టణం) లో "ఆయుర్వేద మార్తాండ", కలకత్తాలో "భిషజ్ఞణి" బిరుదులు అందుకున్నారు (1907), అయిదవ జార్జి బ్రిటీష్ పాలక ప్రభుత్వం తరపున "వైద్యరత్న" బిరుదును అందించి (1913) ప్రతిష్ఠాత్మక గౌరవ మన్ననలు అందించారు. ఆయుర్వేద వైద్య జగత్తుకు ప్రచారం కల్పించటానికి అహరహం కష్టించారు. ఆయన జీవితమే భారతదేశ ఆయుర్వేద చరిత్రగా భాసిల్లింది. 1901లో మద్రాసు ఉమ్మడి రాష్టంలో తొలి ఆయుర్వేద కళాశాలను స్థాపించారు. 1902లో చెన్నపురి ఆయుర్వేద ప్రచారిణి సభ ప్రారంభించారు. 1905 లో ఆయుర్వేద కళాశాల తొలి పట్ట భద్రుల బృందం బయటికి వచ్చింది. 1917లో ఆయన అఖిల భారతా యుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశ వ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు. వైద్యరత్న, ఆయుర్వేద మార్తాండ భిష్మణి బిరుదు పొంది ప్రఖ్యాతిచెందారు. దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలో, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు.

# భోజనం తరువాత బొప్పాయి తింటున్నారా!




ఆయుర్వేద నిపుణుడు ఆచార్య బాలకృష్ణ బొప్పాయి ఒక పండు కాదని, సరైన సమయంలో సరైన మార్గంలో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేసే ఔషధమని వివరిస్తున్నారు. బొప్పాయి జీర్ణ లక్షణాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు తరచుగా భోజనం తర్వాత తింటారు. అయితే, ఇలా భోజనం తర్వాత బొప్పాయి తినడం సముచితమేనా? దాని పూర్తి ప్రయోజనాలను పొందడానికి బొప్పాయిని ఎప్పుడు తినాలి? ఉదయం లేదా భోజనం తర్వాత బొప్పాయి తినడం మంచిది. అల్పాహారంలో స్మూతీ, సలాడ్ లేదా జ్యూస్‌గా బొప్పాయిని తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. భోజనం తర్వాత కొద్దిసేపటికే బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రేగులను శుభ్రపరుస్తుంది. భోజనం తర్వాత బొప్పాయి తినడం వల్ల అందులో ఉండే పపైన్ ఎంజైమ్ ఆహారం వేగంగా జీర్ణమవుతుంది. భోజనం తర్వాత బొప్పాయి తినడం వల్ల ఆమ్లత్వం నియంత్రణలో ఉంటుంది. ఈ పండు కడుపు వేడిని తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఈ పండులోని ఫైబర్ పేగులను చురుగ్గా ఉంచుతుంది. బొప్పాయి పండ్ల పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, భోజనానికి అరగంట ముందు తినండి. భోజనానికి ముందు బొప్పాయి తినడం వల్ల కడుపు నిండినట్లు అనిపించి, ఆకలిని తగ్గిస్తుంది. భోజనానికి ముందు బొప్పాయి తినడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. బొప్పాయి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ, ఉదయం ఖాళీ కడుపుతో పరిమిత పరిమాణంలో తినాలి. ఖాళీ కడుపుతో బొప్పాయిని ఎక్కువగా తినడం వల్ల కడుపుపై?ఒత్తిడి పెరుగుతుంది. కడుపు సమస్యలు పెరుగుతాయి. బొప్పాయికి అలెర్జీ ఉన్నవారు దానిని తినకూడదు. భోజనం తర్వాత ఒక గిన్నె బొప్పాయి తినడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి భోజనం తర్వాత ప్రతిరోజూ ఈ పండు తినడం వల్ల మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే కడుపు క్లియర్ అవుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకం నుండి ఉపశమనం పొందేందుకు ఈ పండు ఒక దివ్యౌషధం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్న బొప్పాయి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వ్యాధులను నివారిస్తుంది. ఈ పండును ప్రతిరోజూ పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. మధుమేహులకు సైతం మంచి ఆహారంగా పనిచేస్తుంది.

## వర్షాకాలం ఈ 'టీ' తాగితే

# రోగాలు రావా!

బెల్లం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు శుద్ధి చేసిన చక్కెరకు బదులుగా బెల్లంను మితంగా తీసుకోవాలి. బెల్లం నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. చక్కెర పెరుగుదలను నివారిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే బెల్లం తినడం వల్ల బరువు తగ్గడం సులభం అవుతుంది. వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడంతో సహా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బెల్లం తక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వర్షాకాలంలో బెల్లం టీ తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. బెల్లం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. వ్యాధితో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన ఖనిజాలను కలిగి ఉంటుంది. బెల్లం టీ జలుబు, దగ్గును నయం చేయడంలో సహాయపడుతుంది. బెల్లం, అల్లం కలయిక టీని ఆరోగ్యకరంగా చేస్తుంది. బెల్లం టీ తాగడం వల్ల జలుబు, ఫ్లూ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బెల్లం కేవలం తీపి పదార్థం మాత్రమే కాదు. ఇది పోషకాల నిల్వ. శుద్ధి చేసిన చక్కెరలో ఖాళీ కేలరీలు ఉంటాయి. బెల్లం ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం కలిగి ఉంటుంది. తీపిని ఆస్వాదించాలనుకునే వారికి, అవసరమైన ఖనిజాలను పొందాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక. శుద్ధి చేసిన చక్కెరను ఒక నెల పాటు మానేసి బెల్లం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. బెల్లం జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బెల్లం టీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరం నుండి మలినాలను బయటకు తరిమేస్తుంది. వర్షాకాలంలో జలుబు పెరిగితే, మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి బెల్లం టీ కూడా తాగవచ్చు. బెల్లం టీకి కడుపు సమస్యలను తగ్గించే శక్తి ఉంది. జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. బెల్లం తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలను బయటకు పంపి శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉన్న బెల్లం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహిస్తుంది. బెల్లం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు శుద్ధి చేసిన చక్కెరకు బదులుగా బెల్లంను మితంగా తీసుకోవాలి. బెల్లం నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. చక్కెర పెరుగుదలను నివారిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే బెల్లం తినడం వల్ల బరువు తగ్గడం సులభం అవుతుంది.





## మొలకలు ఏ టైంలో తినాలి?

మొలకెత్తిన పెసలు తినడ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మొలకల్లో విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ సి, విటమిన్ ఎ, ప్రోటీన్ వంటి అనేక ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. మొలకెత్తిన పెసలు తినడ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మొలకల్లో విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ సి, విటమిన్ ఎ, ప్రోటీన్ వంటి అనేక ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇది వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మొలకలను ఉదయం అల్పాహారం, రాత్రి భోజనంలో కూడా చేర్చుకోవచ్చు. మీరు వీటిని కూరగాయలు లేదా సలాడ్‌లలో కూడా సులభంగా చేర్చుకోవచ్చు. అయితే రాత్రిపూట మొలకలు తినడం అంత మంచిదికాదు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారు రోజువారీ ఆహారంలో ఎక్కువగా మొలకలను చేర్చుకోవాలి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మొలకెత్తిన పెసరపప్పు తినడం వల్ల చర్మ సమస్యలు తొలగిపోతాయి. అల్పాహారంగా పెసరపప్పును తయారు చేసుకుని తినవచ్చు. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

## కొవ్వును వెన్నలా కరిగించే జామ



శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అనేక ఆహారాలను మినహాయించాల్సి ఉంటుంది. క్రమం తప్పకుండా మందులు తీసుకోవడంతోపాటు రోజుకు ఓ జామపండు తినాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని తినడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుందని పోషకాహార నిపుణులు సైతం అంటున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అనేక ఆహారాలను మినహాయించాల్సి ఉంటుంది. క్రమం తప్పకుండా మందులు తీసుకోవడంతోపాటు రోజుకు ఓ జామపండు తినాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని తినడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుందని పోషకాహార నిపుణులు సైతం అంటున్నారు. జామ ఒంట్లో చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. జామలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో పేరుకుపోయిన అదనపు చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. రోజూ ఒక జామపండు తినడం వల్ల శరీరంలో ప్రయోజనకరమైన మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జామ క్రమం తప్పకుండా తినడం వల్ల రక్త నాళాలు మూసుకుపోకుండా నిరోధించి గుండె జబ్బుల అవకాశాలను తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్లను నియంత్రిస్తుంది. జామ క్రమం తప్పకుండా తినడం వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. దీనివల్ల అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు జామపండు తినవచ్చు. ఎందుకంటే ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అదనపు కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. జామలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. జామలోని విటమిన్ సి ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

## కీరదోస తింటే కనిపించే మార్పులు

యాంటీఆక్సిడెంట్ రక్షణ పెరుగుతుంది. బీటా కేరోటిన్ వల్ల క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ పొందుతారు. బాడీలో విష వ్యర్థాలు బయటకుపోతాయి. రక్తంలో షుగర్ కంట్రోల్ చేస్తుంది. తక్కువ జిఐ, ఫైబర్ వల్ల డయాబెటిస్ రోగులకు మేలు చేస్తుంది. కీర దోస రుచిగా ఉండదు. కానీ తింటే మంచిదే. తప్పనిసరిగా డాక్టర్ సలహా పాటిస్తూ.. రోజూ ఎంత మోతాదు తినాలో తప్పక తెలుసుకోండి. తొక్క తీసేసిన కీరదోసకాయ ముక్కలను రోజూ 100 గ్రాముల చొప్పున.. నెలపాటూ తింటే మీ శరీరంలో వచ్చే మార్పులు అద్భుతం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కీరదోసలో విటమిన్ ఎ ఎక్కువగా ఉండటం వల్ల రాత్రి దృష్టి మెరుగవుతుంది. కళ్ళ సమస్యలు చాలావరకు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కీరదోసలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొంది, తరచూ వచ్చే జలుబు వంటివి తగ్గుతాయి.చర్మం మెరుగుపడుతుంది. కీరదోసలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ వల్ల మీ చర్మం మెరుగవుతుంది. మీరు యంగ్ లుక్‌లోకి వచ్చేస్తారు. ముసలితనం ఛాయలు తగ్గుతాయి. జీర్ణక్రియ మెరుగవుతుంది: ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి, పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది. కడుపుకి సంబంధించిన చాలా సమస్యలు పోతాయి. బరువు నియంత్రణకు సహాయపడుతుంది: తక్కువ కేలరీలు, ఫైబర్ వల్ల ఆకలి తగ్గి, బరువు తగ్గగలరు. 100 గ్రాముల కీరదోస ముక్కల్లో 26 కేలరీలు ఉంటాయి. రక్తపోటును తగ్గిస్తుంది. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వల్ల రక్తపోటు (బీపీ) స్థిరంగా ఉంటుంది. హైబీపీ సమస్యలు తగ్గుతాయి. శరీరంలో మంట తగ్గుతుంది. యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాల వల్ల శరీరంలో మంటలు, నొప్పి, సలుపు వంటి సమస్యలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల వల్ల కొలెస్ట్రాల్ తగ్గి, గుండె సంబంధిత సమస్యలు బాగా తగ్గిపోతాయి.





# బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



# మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాగ శౌర్య

## టీజర్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. టీజర్ నిడివి తక్కువగా ఉన్నా అందులో చూపించిన విజువల్స్, డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. "బ్యాడ్ బాయ్ అనుకుంటే.. స్మార్ట్ బాయ్ లా ఉన్నావ్!" అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో నాగశౌర్య ఎనర్జిటిక్ మాస్ అవతారాన్ని ప్రదర్శించాడు. ఇప్పటి వరకు నాగశౌర్య చేసిన సాఫ్ట్ బాయ్ ఇమేజ్‌కు భిన్నంగా, ఈసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. టీజర్‌లో సాయి కుమార్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో, పూర్ణ సీరియస్ లుక్‌తో కనిపిస్తూ కథకు బలమైన బేక్‌డ్రాప్ ఉందని సూచిస్తున్నారు. ఈ మూవీ యాక్షన్, ఎమోషన్ మిక్స్‌తో వినోదాత్మకంగా ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెబుతోంది.ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జైరాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్స్ టీజర్ టోన్‌ను మరింత షార్ప్‌గా మలిచాయి. ఈ చిత్రానికి రామ్ దేసిన దర్శకత్వం వహిస్తున్నారు. విధి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుతున్న ఈ చిత్రం, ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. నాగశౌర్య ఈ సినిమా ద్వారా తన కెరీర్‌లో మరో మాస్ హిట్‌ను నమోదు చేయనున్నాడా? అనే విషయంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. టీజర్ చూస్తే మాత్రం మంచి మాస్, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా అనిపిస్తోంది. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' త్వరలో విడుదల కానుంది. మరి సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్ ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్' సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ?ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.



# 'కానిస్టేబుల్' సెన్సార్ పూర్తి.. స్పెషల్ సాంగ్ రిలీజ్



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. అక్టోబరు 10న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే సెన్సార్ పూర్తయింది. సర్టిఫికెట్ వచ్చింది. ఈ చిత్రం తన కెరీర్‌కు మరో మలుపు అవుతుందని హీరో వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ.. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఇందులోని ఓ మంచి ఐటమ్ సాంగ్‌ని దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# 'కాంతార' దెబ్బతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించిన బిగ్ సినిమా




దసరా సందర్భంగా విడుదలైన కాంతార సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతుంది. ఈ క్రమంలో బాలీవుడ్ థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. దీంతో జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ హిందీ సినిమా 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సరికొత్త ప్లాన్ వేసింది. కాంతారను తట్టుకునేందుకు మేకర్స్‌కు మరోదారి లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంతారతో పోటీ తట్టుకోవడం కష్టమని భావించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి చిత్ర యూనిట్ ఇప్పుడు వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలో నిర్మాతలు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ప్రేమికులకు ఈ సీజన్‌లోన గొప్ప ఆఫర్ అంటూ తెలిపారు. టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు వినియోగదారులు ఆఫర్‌ను పొందడానికి %బూఖుఖ% కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. సన్నీ సంస్కారి కి తులసి కుమారి చిత్రం కూడా అక్టోబర్ 2న విడుదలైంది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 30 నెట్ కలెక్షన్లు సాధించింది. కాంతార చిత్రానికి క్రేజ్ పెరగడంతో ఈ మూవీ కలెక్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపింది. దీంతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది.

## బిజినెస్

### ఎనిమిది నెలల్లో 5జీకి అప్‌గ్రేడ్ కానున్న బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) మరో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో తన అన్ని 4జీ టవర్లను 5జీకి అప్‌గ్రేడ్ చేస్తుందని కేంద్ర టెలికమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ యొక్క నాల్గవ ఎడిషన్‌లో మాట్లాడిన ఆయన.. గత నెల ఆఖరి వారంలో 92,500 బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలతో ఏర్పాటు అయ్యాయి. సాధారణంగా విదేశీ కంపెనీల నుంచి పరికరాలను కొనుగోలు చేయడం సులభమైన మార్గం. కానీ, స్వంతంగా 4జీ పరికరాలు, టెక్నాలజీ రూపొందించడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. అయినప్పటికీ కేవలం 22 నెలల వ్యవధిలోనే బీఎస్ఎన్ఎల్ స్వంత సాఫ్ట్‌వేర్, స్వంత రేడియో యాక్సెస్ నెట్‌వర్క్(ర్యాన్)లను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. అక్టోబర్ 1తో బీఎస్ఎన్ఎల్ 25 ఏళ్ల టెలికాం సేవలను పూర్తి చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 5,000 కోట్ల నిర్వహణ లాభాలను సాధించింది. ఇది గతేడాది కంటే రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది. అంతేకాకుండా సబ్‌స్క్రైబర్ల సంఖ్య 8.7 కోట్ల నుంచి 9.1 కోట్లకు పెరిగిందని, దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 2.2 కోట్ల మందికి సేవలందిస్తోందని మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో కృత్రిమ మేధస్సు(ఏఐ) ఉపయోగించడంలో ఉన్న రక్షణ, ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం డిజిటల్ కస్టమర్ల చార్టర్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### భారత సేవల ఎగుమతులకు ఏఐ బూస్టప్




భారతీయ సేవల ఎగుమతులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీ బూస్టప్‌గా పనిచేస్తోందని వరల్డ్ బ్యాంక్ దక్షిణాసియా చీఫ్ ఎకనమిస్ట్ ఫ్రాంజిస్కా ఓన్సోర్జ్ అన్నారు.మొత్తం సేవల ఎగుమతుల్లో కొంత అస్థిరత ఉన్నప్పటికీ 2022లో చాట్‌జీపీటీ వచ్చినప్పటి నుంచి భారత కంప్యూటర్ సేవల ఎగుమతులు 30 శాతం పెరిగాయి. దీని ద్వారా ఏఐ మొత్తం దేశ సేవల ఎగుమతులు పెరిగేందుకు కీలంగా మారుతోందని భారత్ స్పష్టమైన సంకేతాలను కలిగి ఉంది. ఇప్పటికే అనేక సేవా రంగాలు పనులను ఆటోమేట్ చేయడానికి, డేటాను ప్రాసెస్ చేయడం, రిమోట్ పనులకు ఏఐని ఉపయోగిస్తున్నాయి. దీనివల్ల ఎగుమతులను మరింత సమర్థవంతంగా, పోటీతత్వంతో చేయడానికి సహాయప డుతోంది. ముఖ్యంగా ఏఐతో పాటు తయారీ రంగాలు రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు రెండు కీలకమైన పెట్టుబడి అవకాశాలుగా మారనున్నాయని ఫ్రాంజిస్కా పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు మందగించినప్పటికీ, ఇప్పటికీ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే వేగంగా పెరుగుతున్నాయి, కానీ నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) బలహీనపడటం ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ తన మార్కెట్ యాక్సెస్‌ను పెంచేందుకు రానున్న రోజుల్లో వాణిజ్య అడ్డంకులను, టారిఫ్‌లను తగ్గించాలని కోరారు. అలాగే, భారత్‌లో తయారీ రంగం మునుపతి కంటే అత్యంత వేగంగా దూసుకెళ్తోంది. తక్కువ ఉత్పాదకత కలిగిన రంగాల నుంచి దేశ యువత మరింత ఉద్యోగాలను సృష్టించే అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# డీమార్ట్ జోరు.. దేశవ్యాప్తంగా 432 స్టోర్లతో రిటైల్‌లో దూకుడు!

భారతదేశంలో ప్రముఖ రిటైల్ స్టోర్ల చైన్ డీమార్ట్ మాతృ సంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో సంస్థ ఆదాయం గణనీయంగా పెరిగి, రిటైల్ రంగంలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నట్లు స్పష్టం చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పోటీ ఉన్నప్పటికీ, డీమార్ట్ తన వ్యూహాత్మక విస్తరణతో అంచనాలను అందుకోగలిగింది. డీమార్ట్ కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.16,219 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే సమయానికి నమోదైన రూ.14,050 కోట్లతో పోలిస్తే సుమారు 15 శాతం అధికం. ఈ బలమైన వృద్ధి, డీమార్ట్ అందిస్తున్న విలువ-ఆధారిత షాపింగ్ అనుభవం పట్ల వినియోగదారుల నుంచి ఉన్న నిరంతర ఆదరణకు నిదర్శనం. నిత్యావసర సరుకుల నుంచి సాధారణ వస్తువుల వరకు నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ధరలకు అందించడంలో డీమార్ట్ విజయం సాధించింది. విస్తరణ పరంగా కూడా అవెన్యూ సూపర్ మార్ట్స్ తన దూకుడును కొనసాగిస్తోంది. 2025 సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా డీమార్ట్ స్టోర్ల సంఖ్య 432కు చేరింది. ఈ విస్తరణలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు ఉత్తరాదిలోని కీలక రాష్ట్రాలపై సంస్థ దృష్టి సారించింది. ఈ క్రమబద్ధమైన భౌగోళిక విస్తరణ వ్యూహం, సంస్థ ఆదాయ వృద్ధికి ముఖ్యంగా దోహదపడింది.




కొత్తగా ప్రారంభించిన స్టోర్లు స్థానికంగా బలమైన మార్కెట్‌ను ఏర్పరుచుకోవడంలో సఫలమయ్యాయి. మొత్తంగా, డీమార్ట్ యొక్క మాతృసంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ యొక్క ఈ తాజా ఆర్థిక నివేదిక, దేశీయ రిటైల్ మార్కెట్‌లో సంస్థ యొక్క బలమైన పనితీరును, స్థిరమైన వృద్ధి సామర్థ్యాన్ని వెల్లడిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాలకు తమ సేవలను విస్తరించడం, వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా సంస్థ మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రగతి, రాబోయే త్రైమాసికాలపై అంచనాలను మరింత పెంచింది.

# దేశ జీడీపీ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు ఎస్‌బీఐ కృషి

దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) దేశ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు కృషి చేస్తోందని బ్యాంకు ఛైర్మన్ సీ ఎస్ శెట్టి చెప్పారు. దేశ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో ప్రస్తుతం 20 శాతంగా ఉన్న ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణాన్ని 2047 నాటికి 25 శాతానికి విస్తరించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తాజాగా ఎన్‌పీసీఐ ఎండీ, సీఈఓ దిలీప్ అస్బెతో జరిగిన ఓ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌బీఐ తరచుగా భారత ఆర్థికవ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. ఎందుకంటే బ్యాంకు డిపాజిట్లలో 33 శాతం, రుణాలలో 20 శాతం వాటా కలిగి ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణం స్థిరంగా దేశ జీడీపీలో 20 శాతం ఉంది. ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యం సాధించే క్రమంలో దేశ వృద్ధికి మద్దతిచ్చేందుకు




సిద్ధంగా ఉంది. ఆస్తుల పరంగా భారత ఆర్థికవ్యవస్థలో నాలుగో వంతు వాటా ఉండే దిశగా పనిచేస్తున్నాం. అంతేకాకుండా ఆస్తుల పరిమాణంలో ప్రపంచంలో టాప్-10 బ్యాంకులలో ఒకటిగా ఎదగాలని భావిస్తున్నాం. ప్రస్తుతం టాప్-50లో ఉన్న ఏకైక భారతీయ బ్యాంకు ఎస్‌బీఐ అని సీ ఎస్ శెట్టి అన్నారు. 2024-25 నాటికి ఎస్‌బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ. 66 లక్షల కోట్లకు పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్ సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ లాంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై దృష్టి పెట్టాలని సీ ఎస్ శెట్టి ప్రస్తావించారు. అనేక సంవత్సరాలుగా ఎస్‌బీఐ వివిధ పరిశ్రమలకు ఫైనాన్సింగ్ చేయడమే కాకుండా, వాటి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి కూడా ఎస్‌బీఐ మద్దతిస్తోంది. ఎస్‌బీఐలో అభివృద్ధి చెందుతున్న రంగాల ప్రాజెక్ట్ ఫైనాన్సింగ్ కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' అనే పరిశ్రమ సహకార లేదా సమన్వయ సంస్థను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఇటువంటి అనేక కొత్త రంగాలు భారత ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయి. ఈ రంగాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎస్‌బీఐ సిద్ధంగా ఉంటుందని ఆయన వెల్లడించారు.

# పాక్‌పై రికార్డు విజయం.. ఆసీస్ దిగ్గజాన్ని అధిగమించిన టీమిండియా కెప్టెన్

మహిళల వన్డే వరల్డ్‌కప్ 2025లో భాగంగా పాకిస్తాన్‌తో నిన్న (అక్టోబర్ 5) జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి ఓ మోస్తరు స్కోర్‌కే (247) పరిమితమైనప్పటికీ.. ఆతర్వాత ఆ స్కోర్‌ను విజయవంతంగా కాపాడుకుంది. క్రాంతి గౌడ్ (10-3-20-3) అద్భుతమైన బౌలింగ్‌తో పాక్ పతనాన్ని శాశించింది. క్రాంతితో పాటు దీప్తి శర్మ (9-0-45-3), స్నేహ్ రాణా (8-0-38-2) కూడా సత్తా చాటడంతో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. పాక్ తరఫున సిద్రా అమీన్ (81) ఒంటరిపోరాటం చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అంతకుముందు భారత ఇన్నింగ్స్ డయానా బేగ్ (10-1-69-4) ధాటికి తడబడింది. టాపార్డర్ మొత్తానికి మంచి ఆరంభాలు లభించినా, ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేకపోయారు. ఆఖర్లో రిచా ఘోష్ (20 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించింది. ఈ గెలుపుతో భారత్ వన్డే ఫార్మాట్‌లో దాయాదిపై తమ రికార్డును (12-0) మరింత మెరుగుపర్చుకుంది. అలాగే వరల్డ్‌కప్ టోర్నీల్లోనూ పాక్‌పై ఆధిపత్యాన్ని (5-0) కొనసాగించింది. పహల్గాం? ఉగ్రదాడి తర్వాత భారత క్రికెట్ జట్లు పాక్‌ను వరుసగా నాలుగు ఆదివారాల్లో ఓడించాయి. దీనికి ముందు భారత పురుషుల జట్టు ఆసియా కప్‌లో పాక్‌ను వరుసగా మూడు ఆదివారాల్లో ఓడించి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. ఇదిలా ఉంటే, నిన్నటి గెలుపుతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఓ




అరుదైన ఘనత సాధించింది. వన్డేల్లో ఆమె ప్లేయర్‌గా 90వ విజయాన్ని నమోదు చేసి, మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్ల జాబితాలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆసీస్ దిగ్గజ ప్లేయర్, ఆ జట్టు మాజీ కెప్టెన్, రెండు సార్లు వన్డే ప్రపంచకప్ విన్నర్ మెగ్ లాన్నింగ్‌ను అధిగమిం చింది. లాన్నింగ్ తన కెరీర్‌లో ప్లేయర్‌గా 89 విజయాలు సాధించగా.. హర్మన్ నిన్నటి మ్యాచ్‌తో ఆమెను దాటేసింది. ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అగ్రస్థానంలో ఉంది. మిథాలీ తన వన్డే కెరీర్‌లో 129 విజయాలు సాధించింది.

**మహిళల వన్డేల్లో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్లు**

మిథాలీ రాజ్- 129
ఎల్లిస్ పెర్రీ- 125
అలైస్సా హీలీ- 103
బెలిండ క్లార్క్- 94
కేట్ సీవర్ బ్రంట్- 93
కేట్ ఫిజ్‌ప్యాట్రిక్- 91
హర్మన్‌ప్రీత్ కౌర్- 90
మెగ్ లాన్నింగ్- 89

### గిల్‌కు ఒకేసారి ఇన్ని బాధ్యతలా?

### ప్రయోగం బెడిసికొట్టొచ్చు: భారత మాజీ క్రికెటర్

ఇంటర్నెట్ డెస్క్: రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్‌ను ఇటీవల టీమ్ ఇండియా వన్డే జట్టు కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదే టెస్టు పగ్గాలు అందుకున్న గిల్.. ఇటీవల టీ20ల్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు వన్డే బాధ్యతలూ అప్పగించారు. ఉన్నట్టుండి శుభ్‌మన్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడాన్ని భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ తప్పుబట్టాడు. ఈ క్రమంలో భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కమిటీ నిర్ణయాలపై కీలక వ్యాఖ్యలు చేశాడు. “శుభ్‌మన్‌ను వన్డే కెప్టెన్ చేస్తారనే ముందే ఊహించాను. కానీ 2027 ప్రపంచ కప్ తర్వాత ఇది



జరుగుతుందనుకున్నాను. రోహిత్ శర్మ ఇప్పటికీ బాగా ఆడుతున్నాడు. ఫిట్‌నెస్ కాపాడుకున్నాడు. 2027 ప్రపంచ కప్‌లో రోహిత్ ఆడే ఛాన్స్ ఉంది. కానీ అతనిని కెప్టెన్సీ నుంచి తప్పించి గిల్‌కి అప్పగించారు. ఇక సూర్య కుమార్ యాదవ్ వైదొలిగిన తర్వాత టీ20 కెప్టెన్సీ కూడా శుభ్‌మన్‌కే ఇస్తారు. ఇలా గిల్‌కు తక్కువ సమయంలో చాలా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ ప్రయత్నం బెడిసికొట్టే ఛాన్స్ ఉంది. గిల్‌పై అధిక భారం మోపడం సరికాదు. ఒక ఆటగాడు ఎప్పుడూ కెప్టెన్సీ కావాలని అడగడు. గిల్ కూడా ఇప్పుడే వన్డే కెప్టెన్ కావాలని కోరుకొని ఉండడు.

## స్పోర్ట్స్

### పాకిస్తాన్ క్రికెటర్‌కు భారీ షాకిచ్చిన ఐసీసీ



పాకిస్తాన్ మహిళా క్రికెటర్ సిద్రా ఆమిన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ షాకిచ్చింది. భారత్‌తో మ్యాచ్ సందర్భంగా ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు గానూ ఆమెను మందలించింది. అదే విధంగా.. ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా సిద్రా ఖాతాలో జమ చేసింది. అసలేం జరిగిందంటే... ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్-2025 టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తుండగా.. పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం తటస్థ వేదికైన శ్రీలంకలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దాయాదులు భారత్- పాక్ మధ్య ఆదివారం (అక్టోబరు 5) కొలంబో వేదికగా తలపడ్డాయి.

భారత్ 247 పరుగులకు ఆలౌట్

ఆర్.ప్రేమదాస స్టేడియంలో అనుకోని విధంగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు ప్రతికా రావల్ (31), స్మృతి మంధాన (23) ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ 46 పరుగులతో రాణించింది. మిగతా వారిలో జెమీమా రోడ్రిగెస్ (32), దీప్తి శర్మ (25), రిచా ఘోష్ (35 నాటౌట్) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో డయానా బేగ్ నాలుగు వికెట్లు దక్కించుకోగా.. కెప్టెన్ ఫాతిమా సనా షేక్, సైదా ఇక్బాల్ చెరో రెండు, రమీన్ షమీమ్, నష్రా సంధూ ఒక్కో వికెట్ వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

**బౌలర్ల విజృంభణ**

ఇక లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్‌కు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్లు మునీబా అలీ (2), సదాఫ్ షమాస్ (6) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాళ్లు కూడా ఎక్కువ సేపు నిలవలేకపోయారు.

సిద్రా ఆమిన్ హాఫ్ సెంచరీ

ఐదో నంబర్‌లో ఆడిన నటాలియా పర్వేజ్ 33 పరుగులతో ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సిద్రా ఆమిన్ ఒంటరి పోరాటం చేసింది. 106 బంతులు ఎదుర్కొని తొమ్మిది ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 81 పరుగులు చేసింది. అయితే, పాక్ ఇన్నింగ్స్ 40వ ఓవర్ ఐదో బంతికి స్నేహ్ రాణా బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్‌కు క్యాచ్ ఇవ్వడంతో సిద్రా ఇన్నింగ్స్‌కు తెరపడింది. అప్పటికే పాక్ ఓటమి దాదాపు ఖరారు కాగా.. సిద్రా తన బ్యాట్‌ను నేలకేసి కొట్టి అసహనం వ్యక్తం చేసింది. ఈ చర్యను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ.. ప్రవర్తనా నియమావళిని ఉ?ల్లంఘించినందుకు గానూ ఆమెకు శిక్ష విధించింది. ఈ మేరకు.. “ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్‌లో క్రికెట్ పరికరాలు, దుస్తులు లేదంటే గ్రౌండ్ ఎక్విప్‌మెంట్, ఫిట్టింగ్స్ వంటి వాటికి నష్టం కలిగించేలా వ్యవహరించడం నేరం. సిద్రా ఈ నిబంధనను ఉల్లంఘించింది.

అందుకే ఆమెను మందలించడంతో పాటు.. తన క్రమశిక్షణా రికార్డులో ఓ డీమెరిట్ పాయింట్ జత చేస్తున్నాం. గత 24 నెలల కాలంలో ఆమె చేసిన మొదటి తప్పిదం కాబట్టి

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com